



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 176 | ఆదివారం 8 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 176 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 8 SUNDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## కర్ణుడు కాదు కుంభకర్ణుడు, మహాక్రూరుడు: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం



హైదరాబాద్: తాను కర్ణుడిలాంటి వాడినన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. చొప్పదండి నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కర్ణుడు కాదని, కుంభకర్ణుడని ఎద్దేవా చేశారు. తనను తాను కర్ణుడితో పోల్చుకుంటున్న ముఖ్యమంత్రి మహాక్రూరుడు అని మండిపడ్డారు.కర్ణుడు మాటతప్పని వాడని, తన కవచ కుండలాలను కూడా దానం చేసిన త్యాగధనుడని అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని అన్నారు. రేవంత్ రెడ్డి కర్ణుడిలాంటి వాడే అయితే రైతు బంధు ఏది, ఇళ్లు కూలగొట్టి విధ్వంసం సృష్టించడం ఎందుకని నిలదీశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా మారిస్తే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టారని మండిపడ్డారు. 24 గంటల విద్యుత్, ఆరు గ్యారెంటీ హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నించారు.కేసీఆర్ అభివృద్ధికి కేరాఫ్ అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసానికి కేరాఫ్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విమర్శలు చేయడంపై ఉన్న దృష్టి రైతుల కష్టాల మీద లేదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిందేమీ లేదని విమర్శించారు. హైడ్రా పేరుతో, మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేదల ఇళ్లను కూల్చుతున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డిని కుంభకర్ణుడితో పోల్చవచ్చని హరీశ్ రావు అన్నారు. ఎందుకంటే ఎన్నికలు రాగానే ఆయన నిద్రలేస్తారని, ఎన్నికలయ్యాక కేసీఆర్, బీఆర్ఎస్ మీద నిందలు వేయడమే రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు వేసిందని గుర్తు చేశారు.

## గణపతి కూడా లొంగిపోవాలి.. ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తాం: రేవంత్ రెడ్డి హామీ

- లొంగిపోయిన మావోలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్న సీఎం
- ఆర్థిక, వైద్య సాయం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ
- చర్చల ద్వారానే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించగలుగుతామన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: మావోయిస్టు కీలక నేత గణపతి లొంగిపోవాలని, ఆయనకు ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమక్షంలో 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మావోయి స్టులపై అవకాశం ఉన్న కేసులను ఎత్తివేస్తామని తెలిపారు. లొంగిపోయిన వారికి ఆర్థిక, ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు.లొంగిపోయిన మావోయి స్టులు లేవనెత్తే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆయుధాలతో మావోయిస్టులు లొంగిపోవడం చరిత్రలో ఇదే మొదటి సారి అని గుర్తు చేశారు. వారు తమకు వైద్య సాయం కావాలని కోరారని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వారికి మంచి ఆర్థిక సాయం అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు భూమి ఇచ్చే విషయం ఇప్పుడే ఏమీ చెప్పలేనని వెల్లడించారు.అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. గణపతి లొంగిపోతే ఆయన ఆరోగ్యానికి, ఆర్థిక భద్రతకు హామీ ఇస్తామని స్పష్టం చేశారు. మావోయిస్టుల లొంగుబాటు కోసం అధికారులు చాలా కృషి చేశారని ప్రశంసించారు. శాంతియుత చర్చల ద్వారానే ఎలాంటి సమస్యనైనా పరిష్కరిం చగలుగుతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.లొంగిపోయిన మావోయిస్టులు తమకు ఆసక్తి ఉంటే రాజకీయాల్లోకి రావొచ్చని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలలో చేరాలనుకున్నా అభ్యంతరం లేదని అన్నారు. సొంత గ్రామాల్లో ఇల్లు కట్టుకోవడానికి సహాయం చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజాస్వామ్య మార్గంలో ప్రజా సమస్యలను చర్చిద్దామని పిలుపునిచ్చారు.

## హోర్ముజ్ వద్ద అమెరికా దళాల కోసం వేచి చూస్తున్నాం: ఇరాన్ హెచ్చరిక



న్యూఢిల్లీ : అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసిన విషయం తెలిసిందే. దీనితో తమ భద్రతా బలగాలు హోర్ముజ్ నుంచి వెళ్లే నౌకలకు రక్షణగా ఉండేందుకు సిద్ధమయ్యాయని అమెరికా ప్రకటించింది. ఈ ప్రకటనపై ఇరాన్ స్పందించింది. చమురు రవాణాకు కీలకమైన ఈ హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా బలగాలను ఎదుర్కొనేందుకు వేచి చూస్తున్నామని ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) హెచ్చరించింది.హోర్ముజ్ మీదుగా చమురు నౌకలకు రక్షణగా తమ బలగాలు వెళతాయని అమెరికా ఇంధన మంత్రి క్రిస్ రైట్ ప్రకటించారు. ఐఆర్జీసీ ప్రతినిధి అలీ మహమ్మద్ నైనీ మీడియాతో మాట్లాడుతూ, అమెరికా ఏదైనా నిర్ణయం తీసుకోవడానికి ముందు 1987లో సూపర్ ట్యాంకర్ బ్రిడ్జ్‌టన్‌కు జరిగిన ప్రమాదాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అలాగే ఇటీవల ఆ దేశ చమురు ట్యాంకర్లను కూడా తాము లక్ష్యంగా చేసుకున్నామని గుర్తు చేశారు. 1987లో కువైట్‌కు చెందిన బ్రిడ్జ్‌టన్ ట్యాంకర్ పర్షియన్ గల్ఫ్ మీదుగా వెళుతుండగా నాటి ఉద్రిక్తల కారణంగా అమెరికా నౌకాదళం ఆ నౌకకు రక్షణ కల్పించింది. ఆ నౌకను ఐఆర్జీసీ లక్ష్యంగా చేసుకుంది. ఫార్సీ దీవుల సమీపంలో నౌక వెళ్లే మార్గంలో నీటి అడుగున పేలుడు పదార్థాలను ఏర్పాటు చేసి దాడికి పాల్పడింది. అయితే ఈ పేలుడులో నౌక దెబ్బతిన్నప్పటికీ ప్రయాణంలో ఇబ్బంది రాలేదు. మొత్తానికి లక్ష్యాన్ని చేరుకుంది.

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యంగ్యంగా స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు."చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా? మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా? ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ఉద్యోగుల జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని దోచుకుంటూ... బిడ్డలను కనమని చెబితే ఎలా చంద్రబాబు గారూ?" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

## అప్పుడు తిట్టినోళ్లే ఇప్పుడు-చంద్రబాబు కామెంట్స్...!




అమరావతి: భారత్ శరవేగంగా అభివృద్ధి వైపు, సాంకేతికత వైపు దూసుకు వెళ్తోందని సీఎం చంద్రబాబు (జష్ట్రుఅఎతీుఎుఎబ)తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం అందిపుచ్చుకున్న ఐటీ విప్లవం ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు తెలుగు రాష్ట్రాల నుంచి నిపుణులను అందించిందన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్టాత్మక రైసినా డైలాగ్ 2026 సదస్సు (తీఱంఱ- ఖ ఎఱురీశీస్త్రబవ 2026)కు సీఎం చంద్రబాబు ఇవాళ హాజరయ్యారు. నాలెడ్జి ఎకానమీలో లీడింగ్ భాగస్వామిగా భారత్ ఉందన్నారు. 60 శాతం జీసీసీలు భారత్ లో ఏర్పాటు అయ్యాయని గుర్తుచేశారు. డిజిటల్ కరెన్సీ సంస్కరణల ద్వారా యూపీఐ పేమెంట్ వ్యవస్థ కూడా కీలకంగా మారిందన్నారు. గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ ను అందిపుచ్చుకునేలా అమరావతిని క్వాంటం వ్యాలీగా మారుస్తున్నామని తెలిపారు.ఐటీ విప్లవం అందిపుచ్చుకున్నప్పుడు తనను అంతా విమర్శించారని, కానీ ఇప్పుడు హైదరాబాద్ నాలెడ్జి ఎకానమీకి కేంద్రంగా మారిందన్నారు. అలాగే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ గేమ్ చేంజర్ గా మారబోతోందన్నారు. ఏఐ, క్వాంటం కంప్యూటర్లను ఎలా వినియోగించుకుంటామన్న అంశం ఆధారంగానే వాటి భవిష్యత్తు మారుతుందన్నారు. సైబరాబాద్ తో పాటు అమరావతిని బ్లూ గ్రీన్ సిటీగా నిర్మించే అవకాశాన్ని భగవంతుడు తనకు కల్పించాడన్నారు. గతంలో భారతీయ నిపుణులు సిలికాన్ వ్యాలీ లాంటి చోటకు మేధో వలస జరిగిందని, కానీ త్వరలో రివర్స్ మైగ్రేషన్ మొదలవుతుందన్నారు.భారత్ లో ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్సఫర్మేషన్ జరుగుతోందని, గ్రీన్ ఎనర్జీ కారిడార్ తో పాటు ఇతర సంప్రదాయ విద్యుత్ కారిడార్ లు ఉంటాయన్నారు.ఏఐ సహా క్వాంటం ఏఐ అల్గారిథమ్స్ కోసం పెద్ద ఎత్తున అవకాశాలు ఉంటాయని చంద్రబాబు తెలిపారు. ఇటీవల ట్రైనింగ్ కోసం కోసం పిలుపు ఇస్తే 50 వేల మంది రిజిస్టర్ చేసుకుని శిక్షణ పొందుతున్నారని, ఏజింగ్ సమస్యను ఎదుర్కొంటున్న దేశాలు జనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకే ఫెర్టిలిటీ రేటును పెంచేలా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీని రూపొందించామన్నారు. భారత్ లో గతంలో పెద్ద కుటుంబ వ్యవస్థలు ఉండేవని, దేశానికి అదో పెద్ద ఆస్తి కూడా అని, కానీ ప్రస్తుతం మైక్రో ఫ్యామిలీలుగా మారాయన్నారు.

## నితీశ్ తర్వాత వికెట్ చంద్రబాబే? మాజీ కేంద్రమంత్రి జోస్యం..!



అమరావతి: గత కొన్ని రోజులుగా బీహార్ లో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా పదో సారి సీఎం పదవి చేపట్టిన నితీశ్ కుమార్ ను అర్థాంతరంగా రాజీనామా చేయించిన బీజేపీ.. ఆయన్ను రాజ్యసభకు పంపి కేంద్రమంత్రిని చేయాలని నిర్ణయించడం తీవ్ర కలకలం రేపింది. ఈ వ్యవహారంపై మిగతా రాజకీయ పార్టీల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఎన్డీయేలో బలంగా ఉన్న నితీశ్ ను సాగనంపిన మోడీ.. ఇప్పుడు చంద్రబాబు (జష్ట్రుఅఎతీుఎుఎబ)నూ అలాగే చేస్తారనే చర్చ తెరపైకి వస్తోంది.దీనిపై మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ (జష్ట్రఱత్ఱు ఎశీష్ట్రుఅ) స్పందించారు. నితీష్ ను మింగినట్లే చంద్రబాబును కూడా బీజేపీ మింగబోతుందని ఆయన హెచ్చరికలు చేశారు. అప్పుడు ఏపీకి ఎవరు ముఖ్యమంత్రి అవుతారో కాలమే నిర్ణయిస్తుందన్నారు. నితీష్ కుమార్ బలిజ/ కాపు కులానికి చెందిన వ్యక్తి అని, బీజేపీ ప్రభుత్వానికి లొంగిపోయాడని చింతా మోహన్ తెలిపారు. బీజేపీ ఉత్తరప్రదేశ్ ను ఎలా కబళించిందో, బీహార్ ను కూడా అలాగే మింగేయబోతోందని ఆయన జోస్యం చెప్పారు.నా మిత్రుడు చంద్రబాబు నాయుడు సంవత్సర కాలం కంటే, ఎక్కువ రోజులు ముఖ్యమంత్రిగా ఉంటాడనే నమ్మకం నాకైతే లేదని చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక చిన్న కుటుంబంలో పుట్టిన నా మిత్రుడు చంద్రబాబు నాయుడు, కరుణానిధి కుమారుడు కంటే కోటీశ్వరుడు అయ్యాడు, బిలీనియర్ అయ్యాడని చింతా మోహన్ తెలిపారు. వైఎస్ కుటుంబం కూడా ఒక చిన్న కుటుంబంలో పుట్టిందని, వైయస్ జగన్ మాజీ ముఖ్యమంత్రులే కాదు, ముఖ్యమంత్రులందరిలో కంటే, అత్యంత సంపన్నుడు అయ్యాడన్నారు.

## మమతా బెనర్జీ, బెంగాల్ ప్రభుత్వం తీరుపై ద్రౌపది ముర్ము అసహనం

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ వైఫల్యం కనిపించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతివ్వలేదని, అలాగే రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు ముఖ్యమంత్రి లేదా మంత్రుల నుంచి అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు.ఆదివాసీ సదస్సుకు తాను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉందని తెలిపారు. దీనికి ప్రభుత్వం అనుమతించకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇంత చేసినప్పటికీ తనకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎలాంటి ద్వేషం లేదని, ఆమె తన సోదరితో సమానమని అన్నారు. కానీ ఆమె కోపంగా ఉండవచ్చని వ్యాఖ్యానించారు. బెంగాల్ గవర్నర్ ట్రాన్స్ ఫర్ అయినందున స్వాగతం పలకలేకపోయారని తనకు తెలుసని అన్నారు. తాను కూడా బెంగాల్ బిడ్డనే అని అన్నారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతికి ముఖ్యమంత్రి లేదా ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు స్వాగతం పలకాలి. కానీ అధికారికంగా స్వాగతం పలకడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు.అంతర్జాతీయ సంతాల్ సదస్సును బిధాన్ నగర్‌లో నిర్వహించాల్సి ఉండగా, అధికారులు సిలిగురిలోని గోసాయిన్?పూర్‌కు మార్చారని ద్రౌపది ముర్ము తెలిపారు. సంతాల్ సదస్సుకు పెద్ద ఎత్తున సంతాల్ ఆదివాసీలు తరలి వస్తుండటం తాను చూశానని, కానీ వారిని కొంతమంది అడ్డుకున్నారని ఆరోపించారు. సంతాల్ జాతీయులు ఏకంకావడం, చదువుకోవడం, బలోపేతం కావడం వారికి ఇష్టం లేనట్లుగా ఉందని అన్నారు.



RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ఇద్దరు విలన్ల మధ్య అంతిమ యుద్ధం

చరిత్ర చూస్తే ఇరాన్‌లో ఖమేనీ అస్తిత్వానికి ఏర్పాట్లు చేసిందే అమెరికా. అమెరికాతో దోబూచులాడబట్టే ఖమేనీ ఎదిగాడు! డీక్లాసిఫైడ్ డాక్యుమెంట్స్ మీద గార్డియన్, బీబీసీ చేసిన రీసెర్చ్ మేరకు-- మిలిటరీ తిరుగుబాటు మళ్లీ జరగకుండా అమెరికాతో ఖమేనీ నిగూఢ ఒప్పందం చేసుకున్నాడు, ఆ మేరకు 1979లో ఇరాన్‌కు తిరిగి వచ్చి నాయకుడు కాగగాడు. ఇవి గ్లోబల్ పాటిక్స్. ఇవి మన దేశ రాజకీయాల కంటే అసహ్యంగాను ఆశ్చర్యకరంగానూ ఉంటాయి.ఇజ్రాయెల్ శత్రువైన హమాస్‌కు స్థావరాన్ని ఇచ్చి, రక్షణ క్పంచిన దేశం ఖతార్. ఇప్పుడు ఇదే ఖతార్‌పై ఇజ్రాయెల్ ఆజన్మశత్రువు ఇరాన్ దాడి చేసిం. ఇజ్రాయెల్‌కు యుద్ధ భాగస్వామి అయిన అమెరికా అదే ఇజ్రాయెల్ శత్రుదేశమైన ఖతార్‌లో తన ఎయిర్ బేస్ పెట్టుకుం. ఇప్పుడు దాని మీద ఇరాన్ దాడి చేసింది. ఇవన్నీ గ్లోబల్ పెత్తనం కోసం రకరకాలుగా ఏర్పడే సమీకరణాలు.దీన్ని గ్లోబల్ పాటిక్స్‌లో భాగంగా కాక ముస్లింల మీద దాడిగా చూసేవాళ్ళు గమనించాల్సింది ఏమిటంటే, అమెరికా--ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ జరిపిన దాడులన్నీ ముస్లిం దేశాలైన ఖతార్, బహ్రెయిన్, దుబాయ్‌లపైనే! 1965లో ఖమేనీ ఇరాక్‌లో తల దాచుకుంటే అక్కడి నుంచి వెళ్ళగొట్టింది ఇంకో అమెరికా వ్యతిరేక ముస్లిం నాయకుడు సద్దాం హుస్సేన్. సద్దాం హుస్సేన్ తరిమేస్తే ఖమేనీ తలదాచుకున్న దేశం ఫ్రాన్స్. అలా ఒక సెక్యులర్ దేశం మాత్రమే ఖమేనీకి గూడు క్పంచింది. ఖమేనీకి బతకడానికి సెక్యులర్ దేశం కావా, పాలించడానికి మాత్రం మత ఛాందసదేశం కావాలి.అలానే గమనిస్తే-- ప్రపంచంలో ముస్లింలు అధికంగా వలస వెళ్ళిన దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండూ అమెరికా మిత్ర దేశాలే. ఎంత ద్వేషించినా ముస్లిం దేశాల నుంచి వలసపోయే వాళ్ళు సౌదీ, యూఏఈ తర్వాత ప్రాధాన్యం ఇచ్చే దేశం అమెరికానే. ప్రపంచంలో, ఒకపక్క ద్వేషిస్తూనే మరోపక్క అక్కడే సెటిల్ అవ్వాలని కలలు కనే దేశం ఏదన్నా ఉంటే అది అమెరికానే!?ఈ ప్రపంచ పెత్తందారీ రాజకీయాలలో ఖమేనీని బపశువు అనుకోవటం సరికాదు. ఈ రాజకీయాలలో అతనూ ఒక ప్రధాన పాత్ర పోషించినవాడే. కుర్ద్‌లో సున్నీ ముస్లింల స్వయంప్రతిపత్తి కోసం జరిగిన తిరుగుబాటును నిర్దాక్షిణ్యంగా అణచివేసినవాడు ఖమేనీ. సెప్టెంబర్ 16, 2022న ఇరవై రెండేళ్ళ ఒక అమ్మాయిని కేవలం హిజాబ్ సరిగా వేసుకోలేదన్న కారణంగా చంపించినవాడు. పూర్తి షరియా 'లా' రూపొంచి మహిళల స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపిన ఘనుడు. 'జాన్, జిందగీ, ఆజాదీ' నినాదాలతో వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని చూసి విఫలమైనవాడు. ఒక్క సంవత్సరంలోనే ఈ తిరుగుబాటుకు సంబంధించి ఎన్నో కిడ్నాప్‌లు, అరెస్టులు, చిత్రహింసలు, హత్యలు చేయించాడు. గాజా యుద్ధంలో 75 వేల మంది చంపడానికి ఇజ్రాయెల్‌కు రెండేళ్ళు పట్టిం. కానీ ఇరాన్ ఒక్క ఏడాదిలోనే స్వంత ప్రజలను 50 వేల మంది చంపింది. అలాగని అక్కడ ఖమేనీని దేవుడిలా కొచేవాళ్ళు లేరని కాదు. ఎంత నియంతృత్వ పాలనలో అయినా ఆ నియంతను ఆరాధించే ప్రజలు ఉండనే ఉంటారు. హిట్లర్‌ను ఆరాధించిన ప్రజలూ అప్పట్లో లక్షల్లో ఉన్నారు. ఇదీ అంతే!ఇక అమెరికా విషయానికి వస్తే-- ఇరాన్ ప్రజలు ఖమేనీ నిరంకుశ పాలనలో ఎన్నో అగచాట్లు పడుతున్నారన్నది ఒక కారణంగాను; ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయన్నది రెండో కారణంగాను చూపించి ఇజ్రాయెల్‌తో కసి ఇరాన్‌పై ఈ దాడి చేసిం. ఇరాన్ ప్రజల మీద అమెరికాకు ఎందుకంత గొప్ప ప్రేమ? ఒకప్పుడు 'మోస్ట్ వాంటెడ్'గా అమెరికా డిక్లేర్ చేసిన ×ూ×ూ టెర్రరిస్ట్ అహ్మద్ ఆల్ షరా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సిరియా కూడా నిరంకుశ పాలనలోనే ఉం. అయితే ఈ నియంతను ట్రంప్ నిస్సిగ్గుగా 'బ్యూటిఫుల్ మేన్' అని అభివర్ణించి సిరియాపై ప్రేమ కురిపిస్తున్నాడు. ఛాందసవాద ముస్లిం నియంత పాలనలో ఉన్న సౌదీ అరేబియాతోనూ అమెరికా అచ్చిక బుచ్చికలాడుతుం. కాబట్టి అమెరికా ఈ సందర్భంగా ఇరాన్ దేశ ప్రజల ఆకాంక్షలను గమనించి వారిని ఉద్ధరించడానికి ఇదంతా చేస్తున్నదని అనుకోవడానికి ఏమీ లేదు. ఇదో సాకు మాత్రమే. ఇక ఇరాన్ చేతిలో న్యూక్లియర్ బాంబు ఉందన్న మరో కారణం. ప్రపంచంలో న్యూక్లియర్ బాంబులు అమెరికా, ఇజ్రాయెల్ వద్ద మాత్రమే ఉండా, ఇంక వేరే ఏ దేశం దగ్గర ఉండొద్దూ అనేది ఏ రకమైన న్యాయ సూత్రమో తెలీదు. ఇలాంటి ప్రశ్నలను ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు ఏవీ అడగవు. అణ్వాయుధాలే ఆందోళన అయితే-- రష్యా, నార్త్ కొరియా, ఇండియాలపై కూడా దాడి చేయాలిగా!అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ యుద్ధాన్ని ప్రపంచ ఉద్ధరణ కోసం చేస్తున్నట్టు చెప్పుకోవడంలో ఆత్మవంచన ఏమీ లేదు, కేవలం పరవంచన మాత్రమే ఉం. ఇంతవరకు నియంతలు అన్న ఆరోపణతో అమెరికా ఆయా దేశ నాయకులను చంపేసిన తర్వాత అక్కడ ఎక్కడా స్థిరత్వం ఉన్న ప్రభుత్వం రాలేదు. కుక్కను చంపే ముందు దానిపై పిచ్చి అన్న ముద్ర వేయాలనే సూత్రాన్ని అమెరికా నిర్మోహమాటంగా పాటిస్తుం.ఈ ప్రపంచ రాజకీయాలలో ఒకరికి ఒకరు మిత్రులే! ఒకరికి ఒకరు శత్రువులే! ప్రజలు ఈ సామ్రాజ్యవాద, మత విస్తరణవాద రాజకీయాలను తమకు అనుకూలంగా మలచుకొని అడుగు ముందుకేస్తూ వెళ్ళాలి. అంబేద్కర్ ఈ దేశంలో దళిత రాజకీయాలు పరిచయం చేసినప్పుడు, ఇవి ఒక రాజకీయ చర్చ అని కూడా గమనించని ఈ దేశ నాయకుల మీదా, పార్టీల మీదా నమ్మకం పెట్టుకోకుండా బ్రిటిష్ వాళ్ళ దగ్గర తన ఎజెండాను చర్చకు పెట్టాకనే-- దళితులకు గాంధీ ఆలయ ప్రవేశం లాంటి రాజకీయ కార్యక్రమాలకు తావునిచ్చాడు. అంబేద్కర్‌కు బ్రిటీషర్ల మీద ఏ మాత్రం ప్రేమ లేదు. అంబేద్కర్ రాజకీయాలు ఒక దెయ్యానికీ ఇంకో దెయ్యానికీ మధ్యలో గొడవ పెట్టి లాభపడ్డాయి. ఇ రాజీపడటం కాదు. వ్యూహాత్మకంగా వ్యవహరించడం. ఎందుకంటే-- యుద్ధం ఎలాగూ దేనినీ పరిష్కరించలేదు. అలాగని ఎన్ని తరాలు పోరాటాలు చేసి, ఎన్ని యుగాల వరకు సమస్యలతో సంసారం చేయగలదు ఈ పౌర జీవితం!శత్రువును అనుకూలంగా ఉపయోగించుకోవడం, తర్వాత తగలబెట్టడం అమెరికా రాజకీయం. అలా అని ఆ శత్రువులూ అమాయకులు కాదు, వాళ్ళకు అమెరికా ఎత్తులు తెలియకా కాదు. యాసర్ అరాఫత్‌కు వ్యతిరేకంగా అమెరికా తనను పెంచి పోషించిందని హమాస్‌కూ తెలుసు. అలాగే, హమాస్ అమాయక బలి పశువు అసలే కాదు. ఇలాంటి రాజకీయాల్ని అమెరికా ఒక ఎత్తుగడగా కాక ఒక రాజీలానో, ఆత్మగౌరవ సమస్యలానో చూసి ఉంటే-- ఈ రోజు ఆ దేశం అగ్రరాజ్యం కాగలిగేది కాదు.ఇప్పుడు అమెరికా ఎత్తులు ఊహకందని స్థాయిలో ఉన్నాయి. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అనే నినాదం వెనుక అమెరికాను ఆర్థికంగా, మిలిటరీపరంగా అత్యంత సెక్యూర్డ్ పొజిషన్‌లో ఉంచే ప్రయత్నం ఉం. రానురాను ఇ తీవ్రస్థాయికి చేరుతోం. ఆ హోదా ఏ మాత్రం కలినా అమెరికా స్వీకరించే పరిస్థితిలో లేదు. నైజీరియాలో క్రిస్టియన్‌లపై బోకో హరాం అనే రాడికల్ ఇస్లాం సంస్థ ఊచకోత జరుపుతుంటే ఇదే అమెరికా అక్కడి ప్రభుత్వ తటస్థ వైఖరిని గర్హించి, తానే ముందుపడి ఆ సంస్థ స్థావరాలపై బాంబులు వేసిం. ఇలాంటివి చూసినప్పుడు-- అమెరికా ప్రపంచానికి ఆపద్బాంధవుడు లాగా అనిపిస్తుం. కానీ

# వ్యవసాయ కళాశాలలో మహిళా దినోత్సవం



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 07:
మహిళ తన హక్కుల సాధన కోసం పోరాడి సాధించాలి కానీ ప్రాధేయపడకూడదని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళ ఆర్థిక స్వావలంబన సాధించే దశగా కృషి చేస్తే పురుషులతో సమానమైన హక్కులను సాధించుకోగలదని, వ్యవసాయంలో ఆమె ప్రధాన భూమిక నిర్వహిస్తుందని, వాణిజ్య పారిశ్రామిక రంగాలలో కూడా ఆమె ప్రతిభ పాటవాలు అంతర్జాతీయంగా వినుతికెక్కాయని, నేడు అన్ని రంగాలలో ఆమె సాధిస్తున్న విజయాలను సభ్య సమాజం గౌరవించి తీరాలని ఉద్ఘాటించారు. మహిళల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను నిరోధించే హక్కు ఎవరికీ లేదని, అవకాశం ఇస్తే అంతరిక్షంలో కూడా తన ప్రతిభను చాటుకోగలదని పలువురు మహిళలు నిరూపించిన విషయాన్ని మరువరాదన్నారు. మహిళలు ముఖ్యంగా తమ శారీరక దృఢత్వం పై దృష్టి పెట్టి మానసిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలని, మహిళ విద్యావంతురాలైన నాడే ఆ కుటుంబం యావత్తు సమాజంలో ఉన్నతి సాధిస్తుందని, ఒక కుటుంబ ఔన్నత్యం కేవలం మహిళ మీద మాత్రమే ఆధారపడి ఉంటుందన్నారు. ఒక మహిళ తాను ఎంచుకున్న రంగంలో విజయాన్ని సాధించాలంటే సాటి మహిళలే ఆమెకు సహకరించాలని, ఆత్మన్యూనతాభావాన్ని విడనాడి, ఆత్మవిశ్వాసంతో అడుగులేయాలని కోరారు. "గివ్ టు గైన్" అను నినాదంతో నిర్వహించబడిన ఈ మహిళా దినోత్సవ సభలో డా. ఏ. లలిత ఎందరో మహిళామణులు అందరికీ వందనాలు అని చాటి మహిళల ఐక్యతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. టి. మధుమతి, డా. కె.జయలలిత, డా. ఎం. శ్రీరేఖ కళాశాల వైద్యురాలు డా. జ్యోతి తమ సందేశాలను వినిపించారు. డా. ఎస్. ఆర్. కోటేశ్వరరావు, డా. డి.వి.సాయిరాం కుమార్ తదితరులు మహిళామూర్తులను అభినందించగా డా. సువర్ణ లత వందన సమర్పణ చేశారు.



# సిరి ధాన్యాల ప్రాసెసింగ్ మరియు విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణా కార్యక్రమం




రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 07
డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో ఆరోగ్యం, పారిశ్రామిక అభివృద్ధి కోసం సిరిధాన్యాల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని రైతులు, గ్రామీణ యువతకు సిరి ధాన్యాల ప్రాసెసింగ్ లో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించడానికి, పారిశ్రామిక అవకాశాలను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పరిసర ప్రాంతాల రైతులు మహిళా సంఘాల సభ్యులు, గ్రామీణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిరి ధాన్యాలైన సజ్జలు కొర్రలు సామలు, ఉదలు, అరికెలు వంటి పంటల పోషక విలువలు ఆరోగ్య ప్రయోజనాలు, వాటి ప్రాసెసింగ్ ద్వారా తయారు చేయగల విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ హాజరై మాట్లాడారు. సిరిధాన్యాల పోషకాహార లోపాలను తగ్గించడంలో జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో సిరి ధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయటం ద్వారా రైతులు, యువతకు అదనపు ఆదాయం, ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. రైతులకు వ్యవసాయ ఇంజనీరింగ్ పరముగా ఎటువంటి తోడ్పాటు కావాలన్నా సాంకేతిక సలహాలు అందుబాటులో ఉన్న యంత్ర సామాగ్రి వివరాలు వగైరాలు ఇవ్వటానికి కళాశాల ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని సభాముఖంగా తెలియజేశారు. శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ జి.రవిబాబు మాట్లాడుతూ సిరి ధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయటం ద్వారా రైతులు తమ ఉత్పత్తులకు అధిక ధర పొందవచ్చు అని తెలిపారు సిరి ధాన్యాలతో తయారు చేసే బిస్కెట్లు మిల్లెట్ మిక్సులు స్నాక్స్ రవ్వ మరియు పిండి వంటి ఉత్పత్తుల తయారీ విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్ డాక్టర్ లావణ్య డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొని సిరి ధాన్యాల ప్రాసెసింగ్ సాంకేతిక నిల్వ విధానాలు, మార్కెటింగ్ అంశాలపై వివరించారు గ్రామీణ ప్రాంతాల్లో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించడం ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మహిళా సంఘాలు, యువత స్టార్టప్పులు ముందుకు రావాలని సూచించారు. అలాగే శుభ్రపరచటం డి హల్లింగ్ పిండి తయారీ విలువ జోడించిన ఉత్పత్తులు బిస్కెట్స్ తదితరాలు తయారీపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని కూడా మార్గదర్శనం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రైతులు, యువతలో సిరి ధాన్యాల ప్రాసెసింగ్ పై ఆసక్తి పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో చిన్నస్థాయి పారిశ్రామిక యూనిట్లు స్థాపించడానికి ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# మహిళా శక్తికి వందనం - గిద్దలూరు నియోజకవర్గంలో రేపు మహిళా దినోత్సవ వేడుకలు

రాయల్ జర్నలిజం (గిద్దలూరు) మార్చి 7 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రేపు అనగా ఆదివారం (08-03-2026) ఉదయం 10.00 గంటలకు గిద్దలూరులోని చీతిరాల కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుచున్నది.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొననున్నారు.కావున నియోజక వర్గంలోని మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్‌చార్జిలు, అలాగే కూటమి పార్టీల నాయకులు మరియు మీడియా ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

# ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష

**పేదల ఆరోగ్యానికి ధీమాగా రూ. 25 లక్షలతో బీమా సౌకర్యం**

**భవిష్యత్తులో రాష్ట్రంలో జనాభా తగ్గుదల, వృద్ధుల సంఖ్య పెరుగుదల నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు**

**ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే కాన్పు సమయంలో రూ. 25 వేల ప్రోత్సాహం : మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి**

రాయల్ జర్నలిజం (తూర్పు నాయుడిపాలెం) మార్చి 7 :
ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో 116 మంది లబ్ధిదారులకు రూ. 90 లక్షల విలువైన సీఎం. ఆర్ ఎఫ్ చెక్కుల్ని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొండపి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1640 మందికి రూ. 12 కోట్ల 92 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశాం. ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష. ఆరోగ్య అవసరాలకు పేదలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని సీఎం. ఆర్. ఎఫ్ ద్వారా అండగా నిలుస్తున్నారు. పేదల ఆరోగ్యానికి ధీమాగా రూ. 25 లక్షలతో బీమా సౌకర్యం తీసుకొస్తున్నాం. సంజీవని పథకంతో రాష్ట్రంలోని ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్ ని డిజిటలైజేషన్ చేస్తాం. భవిష్యత్తులో రాష్ట్రంలో జనాభా తగ్గుదల, వృద్ధుల సంఖ్య పెరుగుదల నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే కాన్పు సమయంలో రూ. 25 వేల ప్రోత్సాహం అందించే విషయంపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2023 నివేదిక ప్రకారం ఏపీలో ఏడాదికి 6.70లక్షల మంది పిల్లలు మాత్రమే పుడుతున్నారు. ఈ లెక్కన 2047 నాటికి ఏపీలో వృద్ధుల సంఖ్య ఏ స్థాయిలో పెరిగిపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అందుకే జనాభా వృద్ధిపై కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వీరాంజనేయస్వామి అన్నారు.

# పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 07:

వేటపాలెం పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్వోదయ కాలనీలో కుటుంబ బాధ్యతలను నెత్తిన వేసుకొని బిడ్డలను ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఉపాధి కార్యక్రమాలు చేసుకుంటూ కృషి చేస్తున్నటువంటి ఇరువురు బలహీన, గిరిజన వర్గాల మహిళలు వెంకటరత్నం, సుబ్బులులను సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ కుటుంబ జీవనం కష్టంగా ఉన్నా బిడ్డల ఎదుగుదలే ధ్యేయంగా ఉన్న మహిళలను ఎన్నుకొని మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని సత్కరించడం జరిగింది. వెనుకబడిన ప్రజలు ఉన్న ప్రాంతంలో ఉన్న మహిళలకు స్ఫూర్తిని నింపాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేయుట జరిగింది అన్నారు. కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణ, శేఖర్ బాబు, రంగనాథ్, సాయి, సంజీవి, కోకిల, సీతమ్మ, బాలయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు అగ్రిబిజినెస్ రంగంలోకి అడుగుపెట్టాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 07

విద్యార్థులు అగ్రి బిజినెస్ రంగంలోకి అడుగుపెట్టడం ద్వారా ఎంటర్ ప్రెన్యూర్లుగా స్థిరపడవచ్చని బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ప్లాంటేషన్ మేనేజ్ మెంట్ శాస్త్రవేత్త డా.నబి రసూల్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలో జూమ్ సమావేశం ద్వారా అతిథి ఉపన్యాసకులుగా పాల్గొన్న అగ్రి బిజినెస్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధిని కల్పించే అవకాశం కూడా ఉంటుందని, వ్యవసాయ పట్టభద్రులు ఈ దిశగా పునరాలోచించాలన్నారు. ముడి పదార్థాలను విలువైన పదార్థాలుగా రూపొందించడం ద్వారా వినియోగదారులను ఆకర్షించవచ్చని, తద్వారా అగ్రిప్రెన్యూర్లు ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చన్నారు. భారతీయ ఆహార వ్యవస్థ గురించి సంక్షిప్తంగా వివరించారు. మరో శాస్త్రవేత్త డా.సరస్వతి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కార్యకలాపాల ఇంచార్జి అధికారి డా.యం.శ్రీరేఖ, ప్రొఫెసర్ డా.టి.మధుమతి, బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి.అభ్యుదయ రైతులకు విజ్ఞాన యాత్ర



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 07 ఎస్.సి. అభ్యుదయ రైతుల కోసం విజ్ఞాన యాత్ర ఏర్పాటుచేయబడిందని, ఈ యాత్రను ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, బెంగుళూరులోని గాంధీ కృషి విజ్ఞాన కేంద్రం మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ నిర్వహించినట్లు బాపట్ల వ్యవసాయ కళాశాల ఉద్యానవన విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎన్.రత్నకుమారి తెలిపారు. ఈ యాత్రలో భాగంగా ఎస్.సి.అభ్యుదయ రైతులకు బెంగళూరు జి.కె.వి.కె.లోని మునగ పంట ద్వారా తయారుచేయు ఉత్పత్తుల విభాగాన్ని సందర్శింపజేయడం జరిగిందని, వారికీ మునగలోని వివిధ రకాలను, వాటి యాజమాన్య పద్ధతులను వివరించి చూపించడం జరిగిందన్నారు. రైతులకు మునగ వ్యాపారంపట్ల అవగాహన కల్పించడానికి ఏర్పాటు ఏర్పాటుచేయబడిన ఈ విజ్ఞాన యాత్ర ఎస్. సబ్ ప్లాన్ నిధులతో నిర్వహించబడిందన్నారు. రైతులతో పాటు టీచింగ్ అసోసియేట్ డా.జి.దుర్గ హేమంత్ కుమార్ ఈ యాత్రలో పాల్గొన్నట్లు ఆమె వివరించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగచరిత భావితరాలకు అందించాలి



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 07:

ఆధునిక ఆంధ్రుల చరిత్రలో అమరజీవి పొట్టి శ్రీరాములు చరిత్ర చారిత్రాత్మకం అని, ఆయన త్యాగచరిత భావితరాలకు అందించాలమి నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గుడివాడ వేణుగోపాల్ తెలిపారు. ఏపీ నవ్యాంధ్ర చైతన్య వేదిక, అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ ముందస్తు జయంతి ఉత్సవాలు, సన్నాహక సమావేశం చీరాలలోని కామధేను కాంప్లెక్స్ నందలి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శనివారం నిర్వహించారు. ముందుగా అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణం సందర్భంగా పొట్టి శ్రీరాములు త్యాగచరిత భావితరాలకు అందించాలన్నారు. ఈనెల 16న రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో ఆవిష్కనున్నదని, ఈ గొప్ప సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లో నవ్యాంధ్ర చైతన్య వేదిక ఆధ్వర్యంలో నవ్యాంధ్ర అమరావతి నాడు నేడు రేపు, పొట్టి శ్రీరాములు మహత్తర త్యాగచరిత కార్యక్రమాలకు చీరాలలో శ్రీకారం చుట్టి ముందస్తుగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి మాసోత్సవ కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గుడివాడ వేణుగోపాల్ పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రలోని ప్రధాన ఘట్టాలను వివరించారు. కార్యక్రమంలో చీరాల ఘంటసాల విగ్రహ కమిటీ ప్రతినిధి పాలెపు కనకమోహనరావు, కామధేను కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షులు వేమా జనార్దన్ రావు, వేమా శ్రీనివాసరావు, పల్లపోలు నాగ మనోహర్ లోహియా, శ్రీ పొట్టి శ్రీరాములు టాక్సీ డ్రైవర్ యూనియన్ చీరాల మాజీ అధ్యక్షులు ఎస్. మోజెస్, సురేష్, జయకుమార్, విజయవర్ధన్, కే. ప్రదీప్, ముసలయ్య, నజీర్, నెహెమియా తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత సైంటిస్టు జన్మదిన వేడుకలు



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 07: బట్ట మోహన్ రావు పుష్పవల్లీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిటైర్డ్ స్పేస్ సైంటిస్ట్ డాక్టర్ అందే మురళి వరప్రసాద్ జన్మదిన వేడుకలు మండలంలోని దేవాంగపురి నందలి గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం విశ్రాంత సైంటిస్టు మురళి వరప్రసాద్‌ను ట్రస్ట్ తరుపున దుశ్శాలువాతో సత్కరించటం జరిగింది. 60 మంది పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్ రావు, సభ్యులు గుత్తి పరంజ్యోతి, సీతారామయ్య, రోహిణి కుమార్, బీరక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అధ్యాపకులకు సత్కారం



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 07:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని 13 మంది మహిళా అధ్యాపకులను శనివారం ఘనంగా సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వక్తలు అన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి, డా. బాబూరావు, బి. హేమంత్ కుమార్, డి.వి. సురేష్, జి.వై. ప్రసాద్, పుల్లయ్య నాయుడు, శివాంజనేయ ప్రసాద్, సుభాషిణి, ప్రిన్సిపాల్ డా. ఎం. మురళీ తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో మెగా కార్డన్ సెర్చ్

## మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు: 27 వాహనాలు సీజ్ : చీరాల వన్ టౌన్ సిఐ ఎస్. సుబ్బారావు



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 07:

బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు వజ్ర ప్రహార్ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ ఎండీ. మోయిన్ సూచనల మేరకు వన్‌టౌన్ సీఐ ఎస్. సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది శనివారం చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిజిలీపేట, హరిప్రసాద్ నగర్, దండుబాడు ప్రాంతాల్లో మెగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సోదాల్లో భాగంగా ప్రతి ఇంటిని తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు, 2 కార్లు, ఒక ఆటో సహా మొత్తం 27 వాహనాలను సీజ్ చేశారు. గంజాయి వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారావు మాట్లాడుతూ యువత భవిష్యత్తును చిదిమేస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, గంజాయిని కూకటి వేళ్లతో పెకిలించి గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల వన్ టౌన్ సీఐ ఎస్. సుబ్బారావు, టూ టౌన్ సీఐ బి. నాగభూషణం, ఇంకొల్లు సీఐ వైవి. రమణయ్య, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు రాజ్యలక్ష్మి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, రమేష్, శక్తి టీం, ఈగల్ టీం సిబ్బంది సహా మొత్తం 80 మంది పోలీసులు పాల్గొన్నారు.



# మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 07:

అక్కగా, చెల్లిగా, తల్లిగా మహిళలు ప్రతి ఒక్కరి జీవితాల్లో చెరగిపోని ముద్ర వేస్తారని, మహిళలను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, మహిళా హక్కుల పరిరక్షణకు ప్రతి పౌరుడూ పాటు పడాలని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వేటపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి మహిళా సదస్సు స్థానిక వాసవీ దేవస్థానం కళ్యాణ మండపం నందు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు మహిళా ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా శక్తిని గౌవించుకోవడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 'మహాశక్తి' కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడం మహిళల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళకూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎస్ మండల అధ్యక్షులు కొల్లి సరళాదేవి, జడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, మహిళా ఉపాధ్యాయినులు, మహిళలు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా పగడ్బందిగా చర్యలు: జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు



రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 7 :
పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై సమీక్షించారు. ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు రెగ్యులర్ విభాగ పరీక్షలు, 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు డిఇఓ సి.వి. రేణుక ఈ సందర్భంగా వివరించారు. రెగ్యులర్ పబ్లిక్ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు, ఓపెన్ స్కూల్ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటాయని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, కేటాయించిన కేంద్రాలు, తదితర వివరాలను కూడా డీఈవో వివరించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు ఒక వారం ముందుగానే ఆయా కేంద్రాలను సందర్శించి వీటిపై దృష్టి సారించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం తగిన రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయిస్తామని, అవసరమైన బందోబస్తు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాధరావు, ఏపీ సీపీడీసీఎల్ ఎస్.ఈ. వెంకటేశ్వర్లు, డిటిసి సుశీల, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఏపీఎస్ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్వైజర్ ఫణి కుమార్, పంచాయతీ, మున్సిపల్, పోస్టల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణ ఇలా...

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెగ్యులర్ పబ్లిక్ పరీక్షలకు మొత్తం 28,632 మంది విద్యార్థులు హాజరవుతారు. వీరిలో రెగ్యులర్ విభాగంలో 14,289 మంది బాలురు, 14,312 మంది బాలికలు ఉన్నారు. ప్రైవేట్ విభాగంలో 21 మంది బాలురు, పదిమంది బాలికలు ఉన్నారు.

ఓపెన్ స్కూల్ సొసైటీ నుంచి రెగ్యులర్ మరియు ఒకసారి ఫెయిల్ అయిన వారు 1144 మంది ఉన్నారు. వీరిలో 823 మంది బాలురు, 321 మంది బాలికలు పరీక్షలు రాస్తారు. ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షల కోసం 165 సెంటర్లను, ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల కోసం 14 సెంటర్లను ప్రభుత్వం కేటాయించింది.


పబ్లిక్ పరీక్షలు ముగిశాక ఒంగోలులోని డిఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ నాలుగవ తేదీ నుంచి 13వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ఉంటుంది.



# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య మెరుగైన సౌకర్యాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



రాయల్ జర్నలిజం (సింగరాయకొండ) మార్చి 7 :పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో మాట్లాడిన అనంతరం పాఠశాలలో మెకనైజ్డ్ కిచెన్ ని పరిశీలించారు. మెకనైజ్డ్ కిచెన్ నిర్వహణ పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలోని 14 బెంచ్ మార్క్ అంబేద్కర్ గురుకులాల్లో రూ.1.39 కోట్లతో ఆధునిక వంట పరికరాలతో మెకనైజ్డ్ కిచెన్లు ఏర్పాటు చేశాం. మెకనైజ్డ్ కిచెన్లతో విద్యార్థులకు పరిశుభ్ర, నాణ్యమైన పోషకాహారం అందిస్తున్నాం. వంట మనుషులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. పేద విద్యార్థుల సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అందుకు ఎంత ఖర్చునైనా తమ ప్రభుత్వం భరిస్తుందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# ఏపీలో విద్యార్థులకు వారంలో రెండ్రోజులు ఎగ్ ఫ్రైడ్ రైస్.. నోరూరించే మెనూ ఇదే



అమరావతి : ఏపీ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఎక్కువ పోషకాలుండే ఆహారం అందించాలని నిర్ణయించింది. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు అందించే ఫుడ్ మెనూలో మార్పులు చేసింది. ఇకపై వారంలో రెండు రోజుల పాటు ఎగ్ ఫ్రైడ్‌రైస్ అందిస్తారు. అదే రోజు ఉడికించిన శనగలు కూడా అందిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. పులిహోర బదులు ఎగ్ ఫ్రైడ్‌రైస్ పెడతారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే పోషకాహార పంపిణీలో కీలక మార్పులు చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మరింత పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. పోషకాహార నిపుణుల కమిటీ సూచనల మేరకు.. ఇకపై పిల్లలకు పులిహోర స్థానంలో ఎగ్ ఫ్రైడ్ రైస్ అందించనున్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీలలో వారానికి రెండురోజులు పులిహోర పిల్లలకు అందిస్తున్నారు. తాజాగా పులిహోర బదులుగా ఎగ్ ఫ్రైడ్ రైస్ ఇవ్వనున్నారు.అంతేకాదు అంగన్‌వాడీ కేంద్రాల్లో అదే రోజుల్లో అల్పాహారంగా ఉడికించిన శనగలు కూడా ఇస్తారు. ఈ మేరకు ప్రభుత్వం పోషకాహార పంపిణీకి సంబంధించి మార్పులపై ఉత్తర్వులు జారీచేసింది. అంతేకాదు బాలామృతం పంపిణీలో కూడా మార్పులు చేశారు. మొన్నటి వరకు 7 నెలల నుంచి 36 నెలల మధ్య పిల్లలందరికీ ఒకే తరహాలో బాలామృతాన్ని (పోషకాహార పౌడర్) అందజేస్తున్నారు. అయితే ఇకపై బాలామృతాన్ని వయసుల వారీగా మార్పులు చేశారు.. రెండు రకాలుగా విభజించారు. 7 నెలల నుంచి 12 నెలల పిల్లలకు జూనియర్ బాలామృతం అందిస్తారు. అలాగే 13 నెలల నుంచి 36 నెలలవారికి సీనియర్ బాలామృతం అందజేస్తారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కొత్త విధానానికి తగిన విధంగా టెండర్లు పిలిచేందుకు మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులకు అనుమతిచ్చింది.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల జీతాల పెంపుపై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. జీతాల పెంపు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని.. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. అలాగే ఏపీ ప్రభుత్వం ఆశావర్కర్లు, వీఏవో డిమాండ్ల విషయంలో కూడా సానుకూలంగా ఉంది అన్నారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదని, చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.. ఈ మేరకు శాసనమండలిలో మంత్రి కీలక ప్రకటన చేశారు. అయితే అంగన్‌వాడీల సమస్యలపై వైఎస్సార్‌సీపీ శాసనమండలి నుంచి వాకౌట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు మంత్రి లోకేష్. అంగన్‌వాడీలు తమ సమస్యల్ని పరిష్కరించాలని కొద్దిరోజులుగా ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే.

# పేద విద్యార్థులు మార్చి 10 లోపు అడ్మిషన్స్ కోసం

రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 7 :
ప్రకాశం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లోఆర్ టి ఈ 12(1) సి ప్రకారం అర్హులైన పేద విద్యార్థులు ఉచిత అడ్మిషన్లు కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ దాసరి తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్ టి ఈ 12(1) సి చట్టం ప్రకారం ప్రభుత్వం పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచితంగా ఒకటో తరగతిలో అడ్మిషన్ లకు అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. 2026- 27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాకు 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయిస్తామని వివరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు వారి నివాస ప్రాంతానికి సమీపంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు ఆన్లైన్లో నిబంధన మేరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల మార్చి 10వ తేదీ లోగా గ్రామ సచివాలయం లేదా మండల విద్యా వనరుల కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే http :// cse.ap.gov.in వెబ్సైట్ లో విద్యార్థుల ఆధార్ , ప్రాథమిక వివరాలు నమోదు చేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉచిత ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004258599 ను సంప్రదించాలని సూచించారు. మార్చి 25న మొదటి విడత లాటరీ విధానంలో ప్రభుతం సీట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష ,ప్రకాశం జిల్లా



# ప్రకాశం జిల్లా యువతకు అధునాతన నైపుణ్యాలను అందించేందుకు జిల్లా స్థాయిలో అడ్వాన్స్డ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 7 :
ప్రఖ్యాతిగాంచిన సెంచూరియన్ యూనివర్సిటీతో కలిసి ఏర్పాటు చేయడం మరియు ఆ కేంద్రంలో అందించాల్సిన అడ్వాన్స్డ్ స్కిల్ కోర్సులపై శనివారం ప్రకాశం భవనంలో కలెక్టర్ పి.రాజాబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ, సెంచూరియన్ యూనివర్సిటీ ప్రతినిధులు ఆశిష్ మోడీ ( స్కిల్ డెవలప్మెంట్ విభాగ అధిపతి ), డాక్టర్ డి.ఎన్. సత్యనారాయణ, గ్రామ్ తరంగ్ టెక్నాలజీస్ ఎం.డి. బాబూశంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువతకు ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్డ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా అందించగల కోర్సులు, అవసరమైన మౌలిక వసతులు, శిక్షణా విధానాలు మరియు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ అడ్వాన్స్డ్ స్కిల్ సెంటర్ ద్వారా మైనింగ్ , గ్రీన్ ఎనర్జీ, సోలార్, డ్రోన్స్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి సెక్టార్స్ లో యువతకు ఉన్నత స్థాయి శిక్షణ అందించి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం ద్వారా జిల్లా యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందించే దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మహిళా సాధికారతకు విద్యే మార్గం



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 07:
చీరాల పట్టణంలోని వై ఏ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ, పోలీస్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించిన మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా హక్కులు చైతన్యంపై వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. అనిత, వన్ టౌన్ ఎస్ఐ రాజ్యలక్ష్మి హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి రత్నా పాప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. బాల్య వివాహాలు, గృహహింస వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని, విద్య, ఆత్మవిశ్వాసం మహిళల శక్తిని మరింత పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో మహిళా హక్కులు, భద్రత, సమానత్వం వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మహిళల సాధికారత సమాజ పురోగతికి దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్లు వి. భగవాన్ దాస్, ఎన్. శ్రీలత, కే. అమృత, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి. శశి కిరణ్, కార్యదర్శి జి ఏ వి. ప్రసాద్, బివి. సుబ్బారావు, టి. అబ్దుల్, శక్తి టీం కానిస్టేబుల్ కే. సుబ్బారావు, సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# భద్రాద్రి రామయ్య కల్యాణం.. ఆన్‌లైన్‌లో సెక్టార్ టికెట్లు, ఇలా పొందొచ్చు

అమరావతి :మార్చి 19 నుండి ఏప్రిల్ 2 వరకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మార్చి 27న జరిగే శ్రీరామనవమి కల్యాణం, 28న పట్టాభిషేకం జరగనుండగా సెక్టార్ టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. కల్యాణ టికెట్ల ధరలు రూ. 100 నుండి రూ. 7,500 వరకు ఉండగా.. ఆలయానికి రాలేని భక్తులు ఆన్‌లైన్‌లో గోత్ర నామాలతో పూజలు చేయించుకునే వీలుంది.భద్రాచలం రాములోరి కల్యాణానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. గతం కంటే ఘనంగా ఈసారి ఉత్సవాలను నిర్వహించేందుకు దేవాదాయశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈనెల 27న జరిగే శ్రీరామనవమి కల్యాణం, 28న శ్రీరాముడి పట్టాభిషేకం క్రతువు నిర్వహించనుండగా.. కల్యాణ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు చక్కని దర్శన భాగ్యం కల్పించాలని దేవాదాయశాఖ భావిస్తోంది. మట్నత్తంగా ఈ నెల 19 నుంచి ఏప్రిల్ 2 వరకు శ్రీరామనవమి కల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించనుండగా.. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.27న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం చేస్తారు. ఈ క్రతువును వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో సెక్టార్‌లను ఏర్పాటు చేశారు. సెక్టార్‌లోకి ప్రవేశం కోసం రూ.7,500 టికెట్ ద్వారా ఇందులో ఇద్దరికి ప్రవేశం ఉంటుంది, రూ.2,500, రూ.2,000, రూ.1,000, రూ.300, రూ.100 టికెట్లతో పాటు 28న పట్టాభిషేకం కోసం ఒక్కొక్కరికి రూ.1,500, రూ.500, రూ.100 విలువైన టికెట్లను తీసుకోవాల్సి ఉంటుంది. వీటిని భద్రాచలం రామాలయం వెబ్‌సైట్ https:// bhadrad ritemple. telangana.gov.in ద్వారా నేటి (మార్చి 7) నుంచి భక్తులు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేపట్టినట్లు ఈవో వెల్లడించారు.కల్యాణానికి నేరుగా రాలేని భక్తులు.. ఇదే వెబ్‌సైట్



ద్వారా రూ.5 వేలు, రూ.1,116 టికెట్ల కొనుగోలు చేసి తమ గోత్ర నామాలతో కల్యాణం చేయించే సౌకర్యాన్ని కూడా కల్పించినట్లు ఈవో తెలిపారు. కాగా, రామాలయం ప్రధాన కౌంటర్, తానీషా కల్యాణ మండపం , బ్రిడ్జి వద్ద గల దేవస్థానం విచారణ విభాగం, భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీసులో ఈ ఉత్సవాల టికెట్లను ఈ నెల 15 నుంచి విక్రయించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఇక 27న జరిగే శ్రీరామనవమి వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. 28న శ్రీరాముడి పట్టాభిషేకం క్రతువు ఉండగా.. ఆనవాయితీ ప్రకారం కొత్తగా వచ్చిన గవర్నర్ శివప్రతాప్ శుక్లాను ఆహ్వానించనున్నారు. గతేడాది సుమారు 4 లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను విక్రయించగా.. ఈ ఏడాది 5 లక్షలకు తగ్గకుండా వీటిని తయారుచేయాలని అధికారులు నిర్ణయించారు. సుమారు 2 లక్షల చిన్న లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు. రూ.100 విలువైన 400 గ్రాముల మహా లడ్డూలు 3 వేలకు పైగా సిద్ధం చేస్తున్నారు.

## తెలంగాణలో రికార్డు స్థాయి ఎండలు.. రెండ్రోజులు మరింత తీవ్రత, ఐఎండీ హెచ్చరిక



హైదరాబాద్‌రికార్డు స్థాయి ఎండలతో తెలంగాణ ప్రజలు అల్లాడిపోతున్నారు. చాలా జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 40 డిగ్రీల ఎండ నమోదైంది. నేడు, రేపు అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అంటున్నారు. తెలంగాణలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. వేసవి ప్రారంభంలోనే తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఉదయం 8 దాటిందంటే చాలు కాలు బయటపెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రోడ్లు పూర్తి నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలు, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రాష్ట్రంలో శుక్రవారం (మార్చి 6) పలు జిల్లాల్లో ఎండ తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. భద్రాచలం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అయితే 40 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. భద్రాచలంలో సాధారణంగా 36.3 డిగ్రీలు నమోదు కావాల్సి ఉండగా.. 3.7 డిగ్రీలు పెరిగింది. ఇక మహబూబ్‌నగర్‌లో 36.6 డిగ్రీలకు 3.4 డిగ్రీలు పెరిగింది. ఆదిలాబాద్‌లో 35.5 డిగ్రీల సెల్సియస్‌కు 3.3, ఖమ్మంలో 34.6 డిగ్రీల సెల్సియస్‌కు 4 డిగ్రీలు అధికంగా నమోదైంది.రాష్ట్రంలో నేడు రేపు, (శని, ఆదివారాల్లో) కొన్ని జిల్లాల్లో సాధారణం కన్నా రెండుమూడు డిగ్రీలు అధికంగా ఎండలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు జిల్లాల్లో భానుడి ప్రతాపం ఎక్కువగా ఉంటుందని ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన 27 జిల్లాలకు అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో 39.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని చెప్పారు.తీవ్ర ఎండల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి తరచుగా నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి పానీయాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా చూసుకోవాలంటున్నారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే.. వదులైన కాటన్ దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. గొడుగు, టోపీని ఉపయోగించాలని.. అలాగే కళ్లకు సన్ గ్లాసెస్ పెట్టుకోవడం మంచిదని చెబుతున్నారు. నూనెలో వేయించిన పదార్థాలు, మసాలాలు తగ్గించి తేలికపాటి ఆహారం తీసుకోవాలని అంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## బుద్వేల్ వద్ద ఓఆర్ఆర్ కు అనుసంధానంగా ఇంటర్‌ఛేంజ్..

హైదరాబాద్ :హైదరాబాద్ నగరవాసులకు ఓఆర్ఆర్ సమీపంలో మరో ఇంటర్‌ఛేంజ్ అందుబాటులోకి రాబోతుంది. బుద్వేల్ వద్ద రేడియల్ రోడ్-2 ఇంటర్‌ఛేంజ్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి తాజాగా శంకుస్థాపన చేశారు. సుమారు 250 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు.. బుద్వేల్ లేఅవుట్‌ను నేరుగా ఔటర్ రింగు రోడ్డుతో అనుసంధానిస్తుంది. దీనివల్ల శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఐటీ కారిడార్‌కు ప్రయాణ సమయం తగ్గుతుంది.హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాజేంద్రనగర్ సమీపంలోని బుద్వేల్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా నిర్మించనున్న రేడియల్ రోడ్-2 ఇంటర్‌ఛేంజ్ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం (మార్చి 6) శంకుస్థాపన చేశారు. గతంలో ఈ ప్రాంతంలో పూర్తిస్థాయి ఇంటర్‌ఛేంజ్‌లు లేకపోవడంతో.. స్థానికులు, ఐటీ ఉద్యోగులు కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి వచ్చేది. గచ్చిబౌలి, రాజేంద్రనగర్ ఎగ్జిట్‌ల వద్ద మలుపు తీసుకునేవారు. ఈ కొత్త ప్రాజెక్టుతో ఆ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇక మారుతున్న కాలానికి అనుగుణంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి ప్రణాళికల్లో నిర్వాసితులు ఎవరికీ నష్టం జరగకుండా అందరినీ ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.'మూసీనది పూర్తిగా మురికితో నిండిపోయింది. కానీ ఇప్పుడు కాలం మారింది. భవిష్యత్తు మారుతోంది. అందుకు అనుగుణంగా మహానగరానికి ప్రణాళికలు మార్చుకోవాలి. ప్రజలు ఎవరూ మురికిలో బతకాలను కోరుకోరు. విధిలేక మురికికూపాల్లో నివసిస్తున్నారు. ఆ పరిస్థితి నుంచి బయటకు తీసుకురావాలి. పేదల గురించి ఆలోచించి అందరినీ మెప్పించి, ఒప్పించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. ఈ అభివృద్ధిలో ఇక్కడి వారందరినీ భాగస్వామ్యం చేస్తాం. ఎక్కడ ఉన్న వాళ్లకు అక్కడే ఇండ్లు కట్టించడానికి ఏర్పాటు చేస్తాం. రీజినల్ రింగ్ రోడ్డు కట్టాలన్నా, రేడియల్ రోడ్లు వేయాలన్నా, బుల్లెట్ ట్రైన్ నిర్మించాలన్నా, ఎవరిదో ఒకరిది భూమి కోల్పోవాల్సిన పరిస్థితి. భూమి కోల్పోయిన దుఖం ఉంటది. కానీ వేరే దగ్గర భూమి కొనుక్కునేంతగా నష్టపరిహారం ఇచ్చే బాధ్యత నాది.

## ఆ రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయండి.. సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్ : అంబర్‌పేట వద్ద రూ. 265 కోట్లతో నిర్మించిన 1.5 కి.మీ. ఫ్లైఓవర్ కింది సర్వీసు రోడ్డు పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. భూసేకరణ పూర్తికాకపోవడం వల్ల రోడ్డు నిర్మాణం నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపి.. భూసేకరణ అడ్డంకులను తొలగించి సర్వీసు రోడ్డును త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన అంబర్‌పేట వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ కింద నిర్మించాల్సిన సర్వీసు రోడ్డు భూసేకరణకు తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు వెంటనే భూసేకరణ పూర్తిచేసేలా చొరవ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం (మార్చి 6) లేఖ రాశారు. ఎన్‌హెచ్-163పై అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఫ్లైఓవర్‌ను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో నిర్మించిందని చెప్పారు. దాని సర్వీసు రోడ్డుకు అవసరమైన భూసేకరణ పూర్తి కానందున కింది సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదని చెప్పారు. అందుకు అడ్డంకులు ఎదురవుతున్నాయని.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ విషయంలో చొరవ చూపి సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి లేఖలో సీఎంను కోరారు.కాగా, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ హైదరాబాద్ - వరంగల్ రహదారిపై ట్రాఫిక్ కష్టాలను తీర్చడానికి ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. గోల్నాక నుండి అంబర్‌పేట 6 నంబర్ జంక్షన్ వరకు సాగే ఈ వంతెన ద్వారా వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులకు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. ఫ్లైఓవర్ ప్రధాన నిర్మాణం పూర్తయినప్పటికీ, కింద ఉండే సర్వీసు రోడ్ల విస్తరణ పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం భూసేకరణ ప్రక్రియలో ఉన్న జాప్యం. ఫ్లైఓవర్ కింద ఇరువైపులా సర్వీసు రోడ్లను కనీసం 7 మీటర్ల వెడల్పుతో నిర్మించాల్సి ఉంటుంది.అయితే, కొన్ని చోట్ల ప్రైవేటు ఆస్తులు, మతపరమైన కట్టడాలు, వ్యాపార సముదాయాల



సేకరణ ఇంకా పూర్తి కాలేదు. దీంతో పాటు భూ యజమానులకు చెల్లించాల్సిన నష్టపరిహారం విషయంలో ఉన్న న్యాయపరమైన చిక్కులు, క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకుల వల్ల రోడ్ల విస్తరణ నెమ్మదించింది. సర్వీసు రోడ్లు పూర్తికాకపోవడంతో స్థానికంగా ఉండే దుకాణదారులు, బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న భూసేకరణను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## బీర్ బాటిల్‌లో చేపపిల్ల.. హైదరాబాద్‌లో మందుబాబుకు వింత అనుభవం



హైదరాబాద్ : మల్లాపూర్‌లో ఓ మందుబాబుకు వింత అనుభవం ఎదురైంది. తాను కొనుగోలు చేసిన కింగ్‌ఫిషర్ బీర్ బాటిల్‌లో చేప పిల్ల కదులుతూ కనిపించటంతో అతడు విస్తుపోయాడు. దీనిపై ప్రశ్నించిన సదరు వ్యక్తితో దుకాణ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. అది కాస్తా వైరల్‌గా మారింది.'కాస్త పొద్దెక్కితే చాలు ఎండలు దంచికొడుతున్నాయి. మంచినీళ్లు ఎంత తాగినా దాహం తీరటం లేదు. నోరు ఎండుకు పోతోంది. సల్లగా ఓ బీరేస్తా కానీ ఈ దాహం తీరెట్టు లేదు. అర్జెంటుగా ఓ బీరు లాగిద్దాం..' అనుకుంటూ హైదరాబాద్ నగరానికి చెందిన ఓ మందుబాబు మద్యం దుకాణానికి వెళ్లాడు. జేబులో నుంచి డబ్బులు తీసి చిల్డ్ బీర్ ఇవ్వాలని వైన్స్ యజమానికి అడిగాడు. ఆ వెంటనే ఫ్రిజ్‌లో నుంచి చల్లని బీరు తీసి ఇచ్చాడు. ఇంకేముందు సిట్టింగ్‌లో కూర్చొని తాగేద్దామని మనోడు స్టఫ్‌కు కూడా రెడీ చేసుకున్నాడు. బాటిల్ మూత ఓపెన్ చేద్దామనుకునే సరికి బీరులో ఏదో తిరుగుతున్నట్లు అనిపించింది. అందులో కనిపించింది చూసి షాక్ అయ్యాడు. ఎందుకంటే బీర్ బాటిల్‌లో ఓ చేపపిల్ల ఈదుతూ కనిపించింది. హైదరాబాద్ నాచారం పరిధిలోని మల్లాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్‌లోని జేపీ వైన్ షాపుకు శుక్రవారం (మార్చి 6) సాయంత్రం ఓ వ్యక్తి వెళ్లాడు. మద్యం దుకాణంలో కింగ్‌ఫిషర్ లైట్ బీర్ కొనుగోలు చేశాడు. బీర్ తాగేందుకు మూత ఓపెన్ చేసేందుకు ప్రయత్నించగా.. అందులో చేప పిల్ల కదులుతూ కనిపించింది. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన సదరు మందుబుబు.. వెంటనే వైన్ షాప్ నిర్వాహకుడిని ప్రశ్నించాడు. అయితే సదరు మందుబాబుతో వైన్ షాపు నిర్వాహకులు దురుసుగా మాట్లాడాడు. బీర్లు తాము తయారుచేయమని.. ఏదైనా సమస్య ఉంటే బీర్లు తయారుచేసిన కంపెనీని అడుక్కోవాలంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో మందుబాబు ఆగ్రహం వ్యక్తం చేశాడు. బీర్ బాటిల్‌లో చేప కదలడాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. 'స్టఫ్ ఫ్రీ గా వచ్చింది దానికేందుకు షాక్ అవ్వడం.. మంచింగ్‌కి.. ఫిష్ కూడా ఇస్తే ఎంకరేజ్ చెయ్యరా మనసులేని పాడు లోకం..' అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు అది కింగ్ ఫిషర్ బీరు కదా.. అందుకే ఫిష్ స్విమ్మింగ్ చేస్తుందని.. రూ.180 పెట్టి బీరు కొంటే స్టఫ్‌గా ఫిష్ ఇచ్చారు దాంట్లో తప్పేముందని ఫన్నీగా కామెంట్లు పోస్టు చేస్తున్నారు. కాగా, గతంలోనూ ఇలా బీర్ బాటిల్స్‌లో పాము పిల్లలు, తేళ్లు వచ్చిన ఘటనలు చోటు చేసుకున్నాయి.

## విజయవాడలో కలకలం.. పోలీసులపైకి కాల్పుల యత్నం, తెలంగాణవాసి అరెస్ట్

అమరావతి :విజయవాడలో కలకలం రేగింది.. పోలీసులపై ఓ వ్యక్తి గన్‌తో కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. పోలీసులు, ఈగల్ టీమ్ విజయవాడలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ లాడ్జి దగ్గర అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని గుర్తించి ప్రశ్నించారు. ఇంతలో అతడు పోలీసులపైకి గన్‌తో కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. అయితే పోలీసులకు ప్రమాదం తప్పింది.. అతడ్ని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'లో భాగంగా పోలీసులు, ఈగల్ టీమ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడలో కూడా పోలీసులు, ఈగల్ టీమ్ కార్డన్‌సెర్చ్ చేస్తున్న సమయంలో ఊహించని ఘటన జరిగింది. ఓ వ్యక్తి ఏకంగా పోలీసులపైకి కాల్పులకు ప్రయత్నించాడు. బస్టాండ్ సమీపంలో బాలాజీ హోటల్ ఉంది.. పోలీసులు అక్కడికి తనిఖీల కోసం వెళ్లగా.. ఓ వ్యక్తి అనుమనాస్పదంగా కనిపించాడు. వెంటనే అతడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఈ క్రమంలో అతడు పోలీసులు, ఈగల్ టీమ్‌పై గన్‌తో కాల్పులకు ప్రయత్నించాడు. ఆ వ్యక్తి గన్ ట్రిగ్గర్ నొక్కినా లాక్ ఓపెన్ కాకపోవడంతో బుల్లెట్లు బయటకు రాలేదట. దీంతో పోలీసులు, ఈగల్ టీమ్ పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.ఆ వెంటనే ఆ వ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నించగా.. పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కాల్పులు జరిపిన వ్యక్తిని తెలంగాణలోని వరంగల్ జిల్లా నెల్లికుదురుక చెందిన మురళిగా గుర్తించారు. అతడి దగ్గర నుంచి 9 వీవీ పిస్టల్, ఐదు రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అతడ్ని ప్రశ్నించేందుకు టాస్క్‌ఫోర్స్ ఆఫీస్‌కు తరలించారు. అయితే ఆ వ్యక్తి విజయవాడకు ఎందుకు వచ్చాడు, గన్ ఎక్కడిది, ఏదైనా హత్యకు ప్లాన్ చేశాడా, పోలీసులపై కాల్పులు జరిపేందుకు ఎందుకు ప్రయత్నించాడు అనేది తేలాల్సి ఉంది.. పోలీసులు అత్నడి ప్రశిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఏపీ పోలీసులు, ఈగల్ టీమ్ కలిసి రాష్ట్ర



వ్యాప్తంగా ఆపరేషన్ 'వజ్ర ప్రహార్' పేరుతో ప్రత్యేకంగా డ్రైవ్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అనుమానిత వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా టీమ్‌లు రంగంలోకి దిగాయి.. తనిఖీలు చేపట్టాయి. అనుమానిత వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అలాగే సరైన డాక్యుమెంట్లు లేని వాహనాలను కూడా సీజ్ చేశారు. రాష్ట్రంలో గంజాయిని అరికట్టే దిశగా ఈ డ్రైవ్ చేపట్టారు.. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి సరఫరా జరిగే 849 హాట్ స్పాట్స్ గుర్తించింది ఈగల్ టీమ్.. అక్కడ కూడా ఈ డ్రైవర్ చేపట్టారు.

# Green revolution rooted in cooperation, consciousness and climate justice

Imagine a future where every Indian village isn't just an agricultural base, but a living, breathing factory of green energy — where cow dung becomes currency, where climate action is as common as sowing seeds, and where our farmers are not just cultivators, but guardians of the Earth. With the visionary announcement by Union Home and Cooperation Minister Amit Shah to institutionalise three new Multistate Cooperative Societies for cow dung management, carbon credit valuation and compressed biogas (CBG) production within the cooperative framework, India has moved beyond mere climate rhetoric. We are entering an era of grassroots-led green revolution, and this time, it is not about food alone, it is about energy, ecology, and equity.This bold shift isn't just administrative, it is civilisational. It marks a new model for climate governance rooted in the soil of Bharat, powered by its villages, and held together by the time-tested values of Sahuarita (cooperation). For decades, the climate debate was dominated by distant capitals, high-level negotiations, and top-down frameworks. But India has flipped the script. Through the Cooperative Economic Framework, we are building a decentralised climate economy from the ground up, starting from Primary Agricultural Co-op Societies (PACS) and scaling to national-level apex cooperative institutions. This isn't just a new economic model, it is a new democratic environmentalism, where the farmer becomes the financier of a greener future, and the village becomes the vanguard of net-zero ambition.Every PACS has a potential climate command centre. These grassroots institutions, long associated, are now being repositioned as gateways to carbon markets and bio-energy hubs.Imagine decentralised biogas sprouting in every block, feeding clean energy into the rural economy, generating carbon credits that can be monetised globally, and creating a new stream of income for farmers, especially in rain-fed, tribal, and hilly regions. From the cow shed to the carbon exchange, the entire value chain can now be organised, monitored, and scaled through the cooperative economic framework.Integral to this transformation is the restructuring of rural resource cycles, especially around fodder management, water governance, and the dead cattle economics. Millions of farmers struggle due to erratic fodder availability and mismanaged water resources, which in turn affect livestock productivity and rural resilience. Simultaneously, dead cattle markets, often a source of environmental decay and social tension, remain underutilised economic zones. By creating a multistate cooperative dedicated to integrated livestock resource management, India can formalise and monetise these neglected rural streams. Fodder banks, decentralised water recharge systems, and organised carcass processing units can provide dignified employment, biofertilizers, organic leather, and feedstock for CBG plants. Such a cooperative would not only uplift rural livelihoods but create a closed-loop bio-economy — fueling agriculture, improving nutrition, restoring ecology, and generating revenue across multiple layers of rural society. It is not merely a reform — it is a rural renaissance waiting to be unlocked.And the beauty of this approach lies in its inclusivity. The PACS-to-Apex structure ensures that no region is left behind — not the snowbound villages of Uttarakhand and Himachal Pradesh, not the fragile communities of the Northeast, and certainly not the border settlements of Ladakh or Arunachal. In these places, traditional economic activities are constrained by geography, but the bioeconomy of cow dung and carbon offers a rare opportunity — one that aligns with the region's cultural values, ecological needs, and national priorities. When farmers in these areas gain the ability to generate income from climate stewardship, they are not just contributing to GDP — they are also strengthening national security. A prosperous border village is a stable border village. When livelihoods are secure, migration is reduced, local pride is restored, and external threats are diminished. The World Cooperation Economic Framework offers the architecture to take this model to scale. It ensures that financing, training, policy guidance, and market access do not remain siloed. It connects the micro to the macro. It allows the smallest PACS in a tribal hamlet to link with global climate finance and ESG funds. It transforms cow dung — a symbol of rural India's ignored potential — into a goldmine for clean energy, carbon credits, organic farming, and rural employment. Through this, India isn't just creating a circular economy — it is building a circular civilisation.This is more than a Government scheme — it is a spiritual call to action. A call to revive our ancient ethos of living in harmony with nature now rearmed with modern science, blockchain traceability, and global carbon accounting. It is a call to stand tall on the world stage — not as climate victims begging for compensation, but as climate victors offering solutions. This is our surgical strike — not through bullets, but through biogas, not with missiles, but with methane management, not by harming — but by healing the Earth through cooperationWe are witnessing a new economic independence movement — this time against carbon dependency and global climate injustice. As the world watches, India rises. And it rises not from the skyscrapers, but from its soil, its villages, and its unyielding cooperative spirit.From



Sahkarita se Samriddhi to Sahkarita se Sanrakshan, the cooperative model is no longer just about managing credit — it is now India's frontline defence in the fight for global climate equity and national unity.Let the world take note "When Bharat's villages rise, the Earth heals — and the Nation stands stronger". Let us remember that this journey is not just economic or environmental; it is deeply spiritual. This is the Vedic economics meeting of 21st-century governance. This is Yajna — a collectivesacrifice and contribution, where every farmer, every cow, every drop of water, and every seed of cooperation becomes part of a sacred offering to protect the Earth and uplift the Nation.Let the world understand this clearly, India's climate action is not born of compulsion, but of conviction rooted in consciousness. And as Bharat's villages rise once again in the light of Sahkarita, the prayers of our ancestor's echo in unison,May all be happy, may all be healthy, may all see auspiciousness, and may none suffer." This is the dharma of cooperation. This is the soul of India rising.

# The rebel poet who roared against Empire

Through defiant poetry, soul-stirring songs and justice-driven prose, Nazrul emerged as a symbol of resistance and unity. As we mark his 126th birth anniversary, his legacy still echoes — challenging injustice and stirring conscience In the grand arena of India's fight for freedom, Kazi Nazrul Islam's voice roared like a tempest, shattering the stillness of colonial oppression. Known affectionately as the Bidrohi Kobi (the Rebel Poet), Kazi Nazrul's verses, prose and melodies pulsed with an unyielding spirit of defiance, fervent nationalism, and profound humanism.He transcended the role of a mere poet. He was a cultural luminary, a visionary who wielded his pen as a sword, igniting revolutionary fervour with every drop of ink. As Pulak Kumar Das of Kalinagar Mahavidyalaya, West Bengal, perfectly encapsulates, "Nazrul strives boldly to decolonise the territory of the Indian subcontinent through the voice in his rebellious poetry."Born into a humble Muslim family on May 24, 1899, in Churulia village, Asansol subdivision, Burdwan district of undivided Bengal, Kazi Nazrul Islam was the son of Kazi Fakir Ahmad and Zaheda Khatun. He fearlessly employed his powerful poetry as a tool for decolonisation across the Indian Subcontinent against the British Raj, through his literary works like 'Jugobani' (The Message of the Age), 'Rudra Mangal' (The Violent God), 'Anandamoyir Agamone' (The Advent of Coming of Joy,1922), and his publication 'Dhumketu' (The Comet).Kazi Nazrul Islam's literary power goes beyond mere words; it awakens the Bengali consciousness in general and societal consciousness per se — through time. His poetry, prose and music combine to form a rich expression of revolutionary thought and deep emotion, weaving together themes of social justice, equality, and nationalism with remarkable skill. His poetry resonates with a visceral intensity, channelling the collective pain and hopes of the oppressed.His involvement in the Indian




Independence movement drew the ire of the British authorities, leading to his imprisonment. But Nazrul's revolutionary spirit remained unbroken, evidenced by his writing. 'Rajbandir Jabanbandi' (Deposition of a Political Prisoner) — is one such masterpiece that documents Nazrul's experience and perspective. Further, his literary works delved into the lives and struggles of the marginalised masses in the undivided Bengal, championing their emancipation and thereby igniting a fire in millions of Indians, urging them to rise against all forms of socio-political and economic oppression.One of Nazrul's poems, Bidrohi (The Rebel), published in 1922, running into almost seventeen stanzas, marked a literary earthquake in Bengali poetry. It was unapologetically fierce, infused with mythic allusions, and defied the passive tone prevalent among poets of the time.Nazrul did not merely write — he roared with defiance. Through poems like Bhangar Gaan (The Song of Destruction) and fiery writings in Dhumketu (The Comet), he scathingly attacked British colonial rule. His mission was India's liberation. Pulak Kumar Das, in his June 2024 paper "Kazi Nazrul Islam — The Voice of Protest Against British Rule" (JETIR, Vol. 11, Issue 6), notes Nazrul's arrest in 1923 for his fearless critiques. As Nazrul declared, "I am a poet, sent by God to speak the unspoken Truth... I have not rebelled against a mere King; I have rebelled against injustice." Even books like Jugbani and Bisher Banshi were also banned.In the area of songwriting, Kazi Nazrul composed nearly 4,000 songs, now collectively known as Nazrul Geeti. These compositions were (read are) far more than just melodies, they're powerful expressions of justice and spirituality. Even today, they continue to be performed on various platforms around the world by artists dedicated to this unique musical genre. The rebel poet and writer masterfully fused folk, classical, and Sufi traditions, channelling, both divine yearning and revolutionary fervour. His songs, such as "Amar Shonar Bangla" (My Golden Bengal) and "Dolonchapa," (swinging or undulating Jasmine), radiated lyrical grace and patriotic pride. As Abu Rayhan observes in his paper "Kazi Nazrul Islam and His Impact on Bengali Culture and Society," "Nazrul's music transcended barriers of class, caste, and creed," becoming a unifying force in Bengal's cultural identity. "His songs, imbued with themes of love, longing, patriotism, and spiritual devotion," Rayhan writes, "resonated deeply with the masses," weaving a timeless musical legacy that still stirs hearts across generations.A similar sentiment echoes in Bidrohi Kobi's essays and articles, where the author-poet critiques the unjust social order with a passionate call for equality. In his powerful piece 'Samyabadi' (The Communist), Nazrul envisions a classless society grounded in 'socialism and human solidarity.' With compelling rhetoric, he champions the cause of the working class and denounces capitalist exploitation. His prose becomes "a clarion call for revolutionary change," urging readers to confront injustice and work towards a just future, embodying his lifelong commitment to social justice, dignity, and collective emancipation.Kazi Nazrul Islam also transcended the conventional boundaries of his Muslim faith to compose a mesmerising collection of devotional songs, particularly those dedicated to Goddess Kali, popularly called 'Shyama Sangeet', that are not merely hymns, but profound expressions of a soul deeply immersed in the divine mother's fierce yet compassionate embrace.Rachel Fell McDermott, (Professor of Asian and Middle Eastern Cultures, specializing in South Asia, especially India and Bangladesh) observes in her work on "Encountering Kali" that, "Nazrul's Kali songs are a remarkable example of how a poet from an ostensibly different religious background could not only understand but also profoundly articulate the devotee's intimate relationship with the Goddess, imbuing his verses with a unique blend of passion, surrender, and a revolutionary spirit that saw in Kali the embodiment of liberation." This fusion of fervent devotion with an inherent rebellious streak made Nazrul's Kali songs resonate deeply with a diverse audience, solidifying his unique position in the pantheon of Bengali devotional literature.These songs, suffused with intense emotion and raw surrender, reflect a unique confluence of bhakti (devotion) and rebellion, where Nazrul sees Kali not only as a divine Mother but also as a symbol of cosmic energy, justice, and transcendence.The legacy of Kazi Nazrul Islam is multifaceted and enduring, continuing to inspire and influence Bengali culture, literature, music, and social discourse even after 126 years, as we celebrate his 126th birth anniversary on May 24. His designation as the 'National Poet of Bangladesh' underscores his monumental importance. As societies grapple with divisiveness and extremism, Nazrul's call for humanism and interfaith harmony provides a powerful counter-narrative. Let we cleanse our hearts!

# Voices from the sidelines in the mainstream

Booker prize for 'Heart Lamp' is a defining moment for India's vernacular literature which has been on sidelines for longIn a watershed moment for Indian regional literature, 'Heart Lamp,' a short story collection by Banu Mushtaq, translated into English by Deepa Bhasthi, has won the 2025 International Booker Prize. This is the first time a Kannada literary work has received this prestigious honour, making it not only a personal triumph for the author and translator but also a landmark moment for Indian vernacular literature on the global stage. 'Heart Lamp' is a piercing and poetic collection that centres on the lives of women navigating the grip of patriarchy. The stories are deeply rooted in the spirit of the Bandaya Sahitya movement — a literary rebellion that began in the 1970s in Karnataka. The Bandaya movement, meaning "rebellion literature," was born out of a fierce resistance to caste oppression, social injustice, and gender discrimination. It gave rise to a generation of writers and activists who used literature as a tool to confront the brutalities of the everyday, particularly those experienced by Dalits, women, and the working class.Mushtaq's stories continue that legacy with boldness and empathy. They do not seek to flatter or pacify; they seek to reveal. The women in her stories are not merely victims — they are witnesses, rebels, and survivors. Through Bhasthi's nuanced and faithful translation, these voices have transcended linguistic boundaries and reached a global audience without losing the cultural texture that gives them life.The International Booker Prize, one of the most esteemed literary awards in the world, is awarded annually for the best work of translated fiction published in the UK or Ireland. With a prize of £50,000, split equally between the author and the translator, it recognises not just storytelling, but also the essential art of translation — the bridge that carries one culture into the soul of another. Heart Lamp's win is a recognition of the power of collaboration and the importance of making regional voices legible and resonant to the world.Historically, the global literary stage has mostly spotlighted Indian writers who write in English. While these voices have undeniably contributed to India's literary identity abroad, they have also, unintentionally, overshadowed the abundance of storytelling happening in Indian vernacular languages. With scores of scheduled languages and hundreds of dialects, India possesses an incredibly rich literary heritage. Yet, much of it remains under-translated, under-promoted, and under-read. This disparity has created a kind of cultural silence around the lives, struggles, and imaginations of millions who speak and think in languages other than English.The recognition of Heart Lamp signals a necessary shift. It invites international publishers, literary institutions, and readers to turn their gaze toward the immense, untapped potential of regional Indian literature. More importantly, it affirms the belief that stories rooted in local realities — whether of gender inequality in rural Karnataka or caste dynamics in a small town — have universal resonance when told with honesty and craft.


# The all-party voice against terrorism

Across party lines, ideologies, and regional divides, the all-party delegation stood not as politicians but as patriots, sending a clear and powerful message to the world: when it comes to confronting terror, India speaks in one voiceIn the cacophony of India's bustling democracy — where debates are heated, elections are passionately fought, and ideological lines run deep — it's easy to believe that political discord defines our national character. Yet, beneath this noisy surface lies a quieter, more powerful truth: when the sovereignty and safety of the nation are threatened, Indians — across party lines — stand as one. The recent formation and international engagement of an all-party parliamentary delegation, following the horrific Pahalgam terrorist ambush and the resolute military response in Operation Sindhoor, stands as a poignant and necessary reminder that in the battle against terrorism, unity is not an option — it is a national imperative.The terrorist strike in Pahalgam was not just another act of senseless violence; it was an attack on the soul of India. When extremists target not only human lives but also the spirit of democracy, the very idea of India comes under siege. The appropriate response to such horror cannot be drawn along partisan lines; it must emerge from a shared national conscience. Operation Sindhoor, a swift and courageous military action against cross-border terrorist elements, demonstrated the Government's readiness to act decisively. But it was what came afterward — the dispatch of an all-party delegation to take India's voice to the global stage — that truly reflected a maturing democratic ethos.This delegation, led by BJP MP Baijayant Jay Panda and comprising representatives from the Congress, DMK, TMC, and other parties, travelled to Bahrain and the United States. They met high-ranking officials, including Bahrain's Deputy Prime Minister Shaikh Khalid bin Abdulla Al Khalifa, to present a united case against international terror networks. In their diplomatic engagements, the delegation did more than just speak; they represented a rare and powerful display of India's multiparty consensus.The symbolism was profound. When the world sees India's political rivals — who often spar vociferously in Parliament — standing side by side to address a global issue, it takes notice. This wasn't a Government delegation in the narrow sense — it was an Indian delegation. The message was clear: terrorism is not a political issue to be leveraged for electoral gain, but a shared threat that requires collective resolve.That message was underscored by Congress MP Dr. Shashi Tharoor in Washington, D.C., where he made a pointed and statesmanlike observation. He clarified that the delegation did not represent just the ruling Government but the Indian people as a whole. He openly acknowledged that while Operation Sindhoor was not flawless, its necessity and purpose transcended political fault lines. His words captured the essence of true bipartisanship — not the denial of differences, but the prioritisation of national interest above all else.This maturity in tone and intent marked a significant shift in our national dialogue. For too long, issues of national security have been fodder for political mudslinging. But terrorism is not saffron, green, or red — it is a dark and indiscriminate force. And to fight it effectively, we need all the democratic colors of India aligned.The significance of this delegation goes beyond symbolism. The world today is interconnected, and terrorism is a transnational beast. Its networks operate across continents, its financing moves through shadowy channels, and its propaganda infects minds across cyberspace. No single party, no matter how strong, can confront this alone. Nor can a single Government shoulder this burden in isolation. India's voice is strongest on the global stage when it emerges from a united Parliament, not just a ruling coalition.BJP MP Daggubati Purandeswari's comments before the delegation's visit to Europe reflected this sentiment. She reiterated India's zero-tolerance stance toward terrorism, not in the tone of a partisan leader seeking credit, but as a national representative. Her words were devoid of political jabs and rooted in conviction. That's the kind of leadership India needs — firm, clear, and unifying.India's strength as a democracy is built on its diversity: linguistic, cultural, religious, and political. That we continue to function — despite these complexities — is a tribute to our institutional resilience. But moments of national crisis demand more than functionality; they demand cohesion. From the trauma of the 26/11 attacks to Pulwama and now Pahalgam, we've seen glimpses of this unity. We now need to make it a habit, not just a reflex. Critics often dismiss all-party delegations as symbolic or ineffectual. True, they may not pass binding resolutions or sign treaties. But in international diplomacy, symbols matter. They shape perception, and perception shapes outcomes. When the world sees India united — not fractured — it strengthens our moral argument, elevates our credibility, and earns the respect of allies and adversaries alike.This unity also counters dangerous narratives. By bringing together MPs of different faiths, regions, and ideologies — be it a Muslim Congress leader, a Sikh BJP representative, or a southern regional party figure — the delegation visibly refuted the claim that India's fight against terrorism is politically or communally driven. It underscored a critical truth: India's fight is not against any religion or community, but against those who threaten democracy and



peace through violence.However, the bipartisan spirit must not remain confined to overseas missions or emerge only during tragedy. It needs to be woven into the fabric of our domestic political culture. Imagine a standing National Security Council that includes leaders from both the Government and opposition. Picture regular all-party briefings on counterterrorism, cybersecurity, and intelligence reforms. These aren't utopian dreams — they're pragmatic steps toward institutionalising cooperation in matters of national interest.Bipartisanship, importantly, does not mean the end of criticism. On the contrary, constructive critique strengthens democracy. But the ability to differentiate between electoral contests and existential threats is what defines a mature nation. When terrorism strikes, there is no ruling party or opposition — there is only India. And in those moments, the tricolour must fly higher than any party banner.India is fortunate to possess a formidable defence establishment, skilled intelligence agencies, and a diplomatic corps that punches above its weight. But these pillars of national strength can only reach their full potential when supported by a united political will. The all-party delegation, in its spirit and substance, offers a hopeful glimpse of what that political will can look like when freed from petty rivalry. As the delegation concludes its travels, it would be a mistake to file away this moment as a brief detour from routine politics. The unity it represents must endure. Because terrorism is not a passing storm — it is a persistent threat. And our response must be equally enduring. Let it be a call to action. A reminder that when the stakes are high, our divisions can — and must-give way to a deeper allegiance: not to party, not to ideology, but to the Republic. If we can stand together abroad, we can surely listen better at home. And if we can do that, we will not only defend the idea of India — we will elevate it.







# అభిషేక్ శర్మపై టీమిండియా సంచలన నిర్ణయం



ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 తుది ఘట్టానికి చేరుకుంది. మార్చి 8న అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో జరగనున్న ఈ మహా సంగ్రామంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే గత కొన్ని రోజులుగా టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్‌పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐపీఎల్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో వెలుగులోకి వచ్చిన ఈ యువ కెరటం.. ప్రపంచకప్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచ కప్ టోర్నీలో అభిషేక్ ప్రదర్శన గణాంకాలు అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. టోర్నీ ఆరంభం నుంచి వరుసగా మూడు సార్లు డకౌట్ అవ్వడం అభిషేక్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ఒకే ఒక్క అర్ధ సెంచరీ మినహాయిస్తే.. మిగతా మ్యాచ్‌ల్లో అతను రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయాడు. దీంతో, "ఐపీఎల్ పిచ్‌లపై ఆడినంత సులభం కాదు ఐసీసీ టోర్నీలు" అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో అతడిని పక్కన పెట్టి మరో ప్లేయర్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఇంతటి విమర్శల సుడిగుండంలోనూ జట్టు యాజమాన్యం.. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిషేక్ శర్మను వెనకేసుకొస్తుండటం గమనార్హం. గంభీర్ నేతృత్వంలోని కోచింగ్ బృందం అభిషేక్ శర్మను కేవలం ఒక బ్యాటర్‌గా మాత్రమే కాకుండా జట్టులో ఒక 'ఎక్స్ ఫ్యాక్టర్'గా చూస్తోంది. ఒక్కసారి అభిషేక్ ఫామ్ అందుకుంటే ప్రత్యర్థి బౌలింగ్ దాడిని చిన్నాభిన్నం చేయగలడని గంభీర్ గట్టి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చి అనవసరమైన ప్రయోగాలు చేయడం కంటే, నమ్మకమున్న ఆటగాళ్లకే మద్దతు ఇవ్వాలని మేనేజ్మెంట్ నిర్ణయించుకుంది.అభిషేక్ శర్మకు తోటి ఆటగాళ్ల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ కూడా అభిషేక్‌పై సానుకూల వ్యాఖ్యలు చేశారు. పెద్ద మ్యాచ్‌లలో ఒత్తిడిని అధిగమించి ఆడే సత్తా అభిషేక్‌కు ఉందని.. అటువంటి ఆటగాళ్లు ఒక్కసారి క్లిక్ అయితే మ్యాచ్ స్వరూపమే మారిపోతుందని సంజు అభిప్రాయపడ్డాడు. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకొచ్చిన టీమిండియా.. తుది మెట్టు వద్ద రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదని జట్టు సభ్యుల మాటలను బట్టి అర్థమవుతోంది. మొత్తానికి మార్చి 8న జరగబోయే ఫైనల్ పోరు అభిషేక్ శర్మ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. తనపై వస్తున్న విమర్శలకు మైదానంలో బ్యాట్‌తోనే సమాధానం చెప్పాల్సిన బాధ్యత అతనిపై ఉంది. గంభీర్, జట్టు యాజమాన్యం తనపై ఉంచిన నమ్మకాన్ని అభిషేక్ నిలబెట్టుకుంటే.. టీమిండియా మరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడటం ఖాయం. ఒకవేళ మరోసారి నిరాశపరిస్తే మాత్రం, అతని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది.

# గంగూలీ చాటు బిడ్డ.. ఫీల్డింగ్ తప్పా ఏం రాదు: కైఫ్‌పై అమీర్ ఘాటు వ్యాఖ్యలు


ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్, పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. అమీర్ ఓ పనికిమాలినోడని, వార్తల్లో నిలవడం కోసం భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని కైఫ్ చేసిన వ్యాఖ్యలకు అతను దీటుగా బదులిచ్చాడు. సౌరవ్ గంగూలీ అండదండలతో మహమ్మద్ కైఫ్ భారత జట్టులో కొనసాగాడని, ఫీల్డింగ్ తప్ప అతనికేం రాదని ఘాటుగా విమర్శించాడు. అసలు కైఫ్ ఎంత క్రికెట్ ఆడాడో కూడా తనకు తెలియదన్నాడు. కైఫ్ కంటే తనకే టీ20 క్రికెట్‌లో ఎక్కువ అనుభవం ఉందని స్పష్టం చేశాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 మొదలైనప్పటి నుంచి మహమ్మద్ అమీర్ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కుతున్న విషయం తెలిసిందే. అభిషేక్ శర్మ ఓ స్లాగర్ అని, అతని బ్యాటింగ్‌లో టెక్నిక్ లేదని విమర్శలు గుప్పించిన అమీర్.. భారత జట్టు సెమీఫైనల్ చేరకుండానే ఇంటి బాట పడుతుందని జోస్యం చెప్పాడు. అతని వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశం కావడంతో వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని కైఫ్ నెటిజన్లకు సూచించాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024లో అమెరికా వంటి పసికూన జట్టులో పాకిస్థాన్ ఓటమికి మహహ్మద్ అమీర్ కారణమని తెలిపాడు. ఆ మ్యాచ్‌లో సూపర్ ఓవర్ వేసింది అమీర్ అని, వైడ్స్ ఎక్కువగా వేసాడని, కనీసం స్టంప్‌లైన్‌లో కూడా బంతిని వేయలేదని గుర్తు చేశాడు. కేవలం వార్తల్లో నిలవడం కోసం భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నాడని, మనం వాటికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదన్నాడు. అతని వ్యాఖ్యలకు బదులిచ్చి దిగజారాల్సిన అవసరం లేదని కైఫ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.అయితే ఈ వ్యాఖ్యలకు అమీర్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా బదులిచ్చాడు. కైఫ్ గంగూలీ చాటు బిడ్డని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. జట్టులో కొనసాగించినందుకు గంగూలీకి కైఫ్ కృతజ్ఞతలు చెప్పుకోవాలని ఎగతాళి చేశాడు. 'మహమ్మద్ కైఫ్ ఎంత క్రికెట్ ఆడాడో నాకు తెలియదు. అందుకే అతని గణాంకాలు చూశాను. అతను కేవలం 29 ఐపీఎల్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో అతని స్ట్రైక్ రేట్ కేవలం 103. నేను 350కి పైగా టీ20 మ్యాచ్‌లు ఆడాను. నా గణాంకాలను మీరు చూడండి. భారత్ గురించి మాట్లాడి ప్రచారం పొందే అవసరం నాకు లేదు.నేను నా బౌలింగ్ నైపుణ్యంతో జట్టులో చోటు దక్కించుకున్నాను. కానీ, కైఫ్ కేవలం ఫీల్డింగ్‌తోనే జట్టులో కొనసాగారని విన్నాను. అందుకు మీరు మీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ (దాదా)కి ధన్యవాదాలు చెప్పాలి. ఒక క్రికెటర్‌గా ఉండి ఇలాంటి స్థాయి లేని విమర్శలు చేయడం మీకు తగదు.' అని మహమ్మద్ అమీర్ ఘాటుగా బదులిచ్చాడు. అమీర్ వ్యాఖ్యలకు కైఫ్ కౌంటర్ ఇస్తాడా? లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు మహమ్మద్ అమీర్ అంచనాలను తారు మారు చేస్తూ భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్లో న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది.

# హీరోయిన్లు మాట్లాడితే ఎందుకు వివాదం చేస్తారు? వర్కింగ్ అవర్స్ పై యామీ గౌతమ్




సినీ పరిశ్రమలో హీరోయిన్ల వర్కింగ్ అవర్స్ అంశం మరోసారి చర్చకు వస్తోంది. బాలీవుడ్ నటి యామీ గౌతమ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఈ విషయాన్ని మరోసారి తెర ముందుకు తెచ్చాయి. సినిమా షూటింగ్‌లలో వర్కింగ్ అవర్స్ గురించి మహిళా నటులు మాట్లాడితే అదెందుకు వివాదంగా మారుతుందో అర్థం కావడం లేదని ఆమె పేర్కొన్నారు. నిర్మాతలు, దర్శకులు, నటుల మధ్య పరస్పర అవగాహనతోనే పని గంటలు నిర్ణయించబడతాయని, ఒక నటి తన అవసరాల గురించి చెప్పడం సహజమేనని ఆమె స్పష్టం చేశారు.హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన యామీ గౌతమ్ తన సినీ కెరీర్ ను హిందీ టీవీ సీరియల్స్ తో స్టార్ట్ చేశారు. తర్వాత కన్నడ సినిమా ఉల్లాస ఉత్సాహ ద్వారా సినిమాల్లోకి అడుగుపెట్టిన ఆమె, నువ్విలా మూవీతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత కొరియర్ బాయ్ కళ్యాణ్ లాంటి సినిమాల్లో నటించి సౌత్ లో కూడా గుర్తింపు పొందారు. అయితే ఆమెకు అసలైన బ్రేక్ బాలీవుడ్‌లోనే వచ్చింది. విక్కీ డోనర్ మూవీ సక్సెస్ తో బాలీవుడ్ లో ఆమెకు మంచి అవకాశాలు దక్కాయి. ఆ తర్వాత బద్లాపూర్, కాబిల్ లాంటి సినిమాలతో నటిగా తన సత్తా చాటారు. ముఖ్యంగా ఉరి సినిమా ఆమె కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచింది.ఇటీవల కాలంలో యామీ గౌతమ్ విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎ థర్స్‌డే, చోర్ నికల్ కే భాగా, ఆర్టికల్ 370 లాంటి సినిమాల్లో ఆమె పోషించిన పాత్రలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. అయితే ఆమె తాజా వ్యాఖ్యలు మాత్రం నటీమణుల పని పరిస్థితులపై పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. రీసెంట్ గా బాలీవుడ్‌లో వర్కింగ్ అవర్స్ అంశం ఎంత పెద్ద టాపిక్ గా మారిందో తెలిసిందే. పని వేళల విషయంలో దీపికా పదుకొణె చేసిన స్ట్రిక్ట్ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారగా, వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె పలు సినిమాలను కూడా వదులుకున్న సంగతి తెలిసిందే.రోజుకు లిమిటెడ్ వర్క్ అవర్స్ తోనే పని చేస్తానని దీపికా చెప్పడంతో కొందరు విమర్శలు చేయగా, మరికొందరు మాత్రం హీరోయిన్ల ఆరోగ్యం, వ్యక్తిగత సమతుల్యత కోసం ఇలాంటి డిస్కషన్స్ అవసరమేనని అభిప్రాయపడ్డారు. మూవీ షూటింగ్స్ కొన్ని సార్లు 12 నుంచి 16 గంటల వరకు కూడా కొనసాగుతుంటాయి. ఈ నేపథ్యంలో వర్కింగ్ అవర్స్ పై క్లారిటీ కోరడం సహజమేనని కొందరు భావిస్తున్నారు. ఇప్పుడు యామీ గౌతమ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఒక మహిళా నటి తన అవసరాల గురించి మాట్లాడితే దాన్ని పెద్ద సమస్యగా ఎందుకు చూపిస్తారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. సినిమా రంగంలో ప్రతి ప్రాజెక్ట్‌కు వేర్వేరు పరిస్థితులు ఉంటాయని, పని సమయాలు కూడా అందరి అంగీకారంతోనే నిర్ణయించబడతాయని చెప్పారు.ఇక తన కెరీర్ గురించి మాట్లాడిన యామీ గౌతమ్, అనేక అవార్డు ఫంక్షన్లలో ఉత్తమ నటిగా నామినేషన్లు వచ్చినప్పటికీ పెద్ద అవార్డులు గెలవలేకపోయానని తెలిపారు. అయితే ప్రేక్షకుల ప్రేమే నిజమైన గుర్తింపని ఆమె అభిప్రాయపడ్డారు. మొదట్లో తాను ఎక్కువగా సీరియస్ క్యారెక్టర్లలో కనిపించడంతో కామెడీ క్యారెక్టర్లు చేయలేనని అంతా అనుకున్నారని, కానీ బాలా మూవీ తన కెరీర్ ను మలుపు తిప్పిందని, బాలా మూవీలో తనను సెలెక్ట్ చేసినందుకు ఆమెను ఎందుకు తీసుకున్నారు? ఆమె నవ్వడం ఎప్పుడైనా చూశారా అని డైరెక్టర్ కు కాల్ చేసి కొందరు అడిగారని, కానీ ఆ సినిమా తర్వాత ఆడియన్స్ నటిగా తనను చూసే విధానం మారిందని, అది జరగకపోయి ఉంటే సినిమాలను వదిలి తిరిగి హిమాచల్ కు వెళ్లి వ్యవసాయం చేయాలని డిసైడయ్యానని చెప్పారు.

# డైరెక్టర్ వంశీ పైడిపల్లి రెడీ..మరి శ్రీను వైట్ల!




కెరీర్ ప్రారంభం నుంచి వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేసి బ్లాక్ బస్టర్లని, సూపర్ హిట్‌లని సొంతం చేసుకున్న దర్శకుడు వంశీ పైడిపల్లి, శ్రీను వైట్ల. ఇందులో వంశీ పైడిపల్లి గత మూడేళ్లుకు పైనే గ్యాప్ తీసుకున్నారు అనడం కంటే ఆయనకు గ్యాప్ వచ్చింది అనడం కరెక్టేమో. కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ కథానాయకుడిగా వంశీ పైడిపల్లి రూపొందించిన భారీ మూవీ -వారసుడు-. తమిళంలో రూపొందిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయడం తెలిసిందే. 2023, జనవరి 11న సంక్రాంతి బరిలో నిలిచిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.300 కోట్లు రాబట్టింది.విజయ్ స్టార్‌డమ్ కారణంగా యావరేజ్ టాక్‌ని సొంతం చేసుకున్నా -వారసుడు- బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లని రాబట్టింది. అయితే బడ్జెట్‌ని బట్టి చూస్తే మాత్రం ఇదేమంత పెద్ద ఫిగర్ కాదు. లాస్ రాకుండా అత్తెసరు లాభాలతో దిల్ రాజు బయటపడ్డారన్నమాట. ఈ మూవీ వచ్చి దాదాపు మూడేళ్లకు పైనే అవుతోంది. అప్పటి నుంచి స్టార్‌లతో సినిమా చేయాలని ట్రై చేస్తూ ఉన్నారు వంశీ పైడిపల్లి. అయితే ఏ హీరో కూడా ఖాళీగా లేకపోవడం వరుస భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండటంతో వంశీ పైడిపల్లికి వెయిట్ చేయక తప్పలేదు.మూడేళ్లకు పైనే ఎదురు చూసినా టాలీవుడ్ స్టార్ ఎవరూ ఖాళీగా లేకపోవడంతో ఫైనల్‌గా వంశీ పైడిపల్లి బాలీవుడ్ బాటపట్టాడు. అక్కడ సల్మాన్ ఖాన్‌ని ఒప్పించి ఫైనల్‌గా ప్రాజెక్ట్‌ని పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నాడు. ఈ భారీ ప్రాజెక్ట్‌ని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజ్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించబోతున్నాడు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన వంశీ పైడిపల్లి ఈ ప్రాజెక్ట్‌ని ఏప్రిల్‌లో లాంఛనంగా ప్రారంభించబోతున్నాడని తెలిసింది. తెలుగులో స్టార్లుఖాళీ గా లేకపోవడంతో మూడేళ్లకు పైగా ఎదురు చూసి ఫైనల్‌గా బాలీవుడ్ స్టార్‌తో సినిమా చేస్తుండగం గమనార్హం. త్వరలోనే వంశీ పైడిపల్లి - సల్మాన్‌ఖాన్ మూవీకి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.ఇక -దూకుడు-వరకు బ్లాక్ బస్టర్ హిట్‌లని అందించిన డైరెక్టర్ శ్రీను వైట్ల కూడా ఇదే తరహా ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నాడు. బాద్‌షా నుంచి విశ్వం వరకు చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావాన్ని చూపించకపోవడంతో శ్రీను వైట్ల ప్రభావం చాలా వరకు తగ్గిపోయింది. స్టార్ హీరోలెవరూ ఆయనకు డేట్స్ ఇచ్చే పరిస్థితిలో లేకపోవడంతో గత కొంత కాలంగా సరైన హిట్టు కోసం ఎదురుచూస్తున్నారాయన. ఇన్నాళ్లకు ఆయనకు మంచి హీరో దొరికాడు. తనే శర్వానంద్.రీసెంట్‌గా -నారీ నారీ నడుమ మురారి- మూవీతో సక్సెస్‌ని సొంతం చేసుకున్న శర్వానంద్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ మూవీస్ చేస్తున్నాడు. -బైకర్- ఇప్పటికే పూర్తి కావడంతో సంపత్ నంద్ డైరెక్షన్‌లో -భోగి- మూవీకి శ్రీకారం చుట్టాడు. ఇదే ఊపుతో శ్రీను వైట్లతో సినిమా చేయబోతున్నాడు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది. ఇప్పటికే రావాలి. మరి ఆలస్యం ఎందుకు అవుతుందో తెలియాల్సి ఉంది.

# అమెరికా టికెట్ రేట్లపై చర్చేంటి?

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్, బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ యాక్ట్ చేసిన ధురంధర్ 2 చిత్రాలు.. బాక్సాఫీస్ వద్ద ఒకే రోజు విడుదల కాబోతున్నాయి. రెండు సినిమాలు మార్చి 19వ తేదీ వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో రిలీజ్ కానున్నాయి. ఇప్పటికే ఓవర్సీస్ లో అడ్వాన్స్ బుకింగ్స్ కూడా స్టార్ట్ అయ్యాయి. దీంతో టికెట్ రేట్ల విషయంపై చర్చ సాగుతోంది.అయితే ధురంధర్ 2 సినిమా టికెట్ కాస్ట్.. అమెరికాలో సుమారు 9 డాలర్లుగా ఉందని తెలుస్తోంది. అదే ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాకు కొన్ని ప్రాంతాల్లో టికెట్ ధరలు దాదాపు 25 డాలర్ల వరకు ఉన్నట్లు సమాచారం. దీంతో రెండు సినిమాల టికెట రేట్ల మధ్య ఉన్న భారీ ధర తేడా ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారి తీయగా.. ఒక్కొక్కరు ఒక్కోలా అభిప్రాయపడుతున్నారు.ఓవర్సీస్ లో పెద్ద స్టార్ హీరోల సినిమాలకు డిస్ట్రిబ్యూటర్లు ఎప్పుడూ ఎక్కువ ధరలు నిర్ణయిస్తారని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాలకు అభిమానులు ఎలాంటి ధర ఉన్నా థియేటర్లకు వెళ్లి చూస్తారనే నమ్మకంతోనే టికెట్ ధరలు ఎక్కువగా పెంచుతున్నారని అంటున్నారు. అయితే ఆ విధానం కొందరికి భారంగా మారుతోందని విమర్శిస్తున్నారు.సినిమాను కుటుంబంతో కలిసి థియేటర్‌లో చూడాలనుకునే వారికి అధిక ధరలు కష్టంగా మారుతున్నాయని వారు చెబుతున్నారు. సినిమా అంటే అందరికీ అందుబాటులో ఉండే ఎంటర్టైన్మెంట్ కావాలి గానీ, అధిక ఖర్చుతో కూడిన ఎక్స్పీరియన్స్ మారకూడదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇంకా కొందరు ప్రేక్షకులు మాత్రం మరో యాంగిల్ ను కూడా ప్రస్తావిస్తున్నారు.విదేశాల్లో సినిమాను విడుదల చేయడానికి డిస్ట్రిబ్యూషన్ ఖర్చులు, థియేటర్ అద్దెలు, ప్రమోషన్ ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటాయని పలువురు చెబుతున్నారు. అందుకే ఖర్చులను దృష్టిలో పెట్టుకుని టికెట్ ధరలు నిర్ణయించాల్సి వస్తుందని వారు పేర్కొంటున్నారు. అయితే ప్రతి సినిమా విడుదల సమయంలో టికెట్ ధరలు భారీగా పెంచుతూ పోతే భవిష్యత్తులో సాధారణ ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గిపోతుందని వారు హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా అప్పుడప్పుడు సినిమాలు చూసే సాధారణ ప్రేక్షకులు ధరల కారణంగా వెనకడుగు వేసే అవకాశం ఉందని అంటున్నారు. ఏదేమైనా చాలా మంది అభిమానులు ఒకటే మాట చెబుతున్నారు. సినిమా వ్యాపారం లాభాలతో నడిచే ఇండస్ట్రీ అయినప్పటికీ, ప్రేక్షకుల కంఫర్ట్ కూడా పరిగణనలోకి తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. టికెట్ ధరలు అందరికీ అందుబాటులో ఉంటేనే ఎక్కువ మంది థియేటర్లకు వస్తారని అంటున్నారు. మొత్తానికి అమెరికాలో తెలుగు సినిమాల టికెట్ ధరలపై పెద్ద చర్చే జరుగుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM